ప్రజాశక్తి

గురువారం 4 మే 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఉక్కు ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ...

రాస్తారోకో

- స్తంభించిన ట్రాఫిక్
- మూడు కిలోమీటర్లు మేర నిలిచిపోయిన వాహనాలు
- ఉద్యమకారుల అరెస్ట్, పోలీసుస్టేషన్లకు తరలింపు

ప్రజాశక్తి-యంత్రాంగం

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వరంగంలో కొనసాగించాలని రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు బుధవారం విశాఖలో రాస్తారోకో నిర్వహించారు.

ఉక్కునగరం : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు కూర్మన్నపాలెం కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినదించారు. రాస్తారోకో చేస్తున్న కార్మిక నేతలను, సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావును పోలీసులు అరెస్టు చేసి స్టీల్‌ప్లాంట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేసిన వారిలో డి.ఆదినారాయణ, జె.అయోధ్యరామ్, ఎన్.రామచంద్రరావు, శ్రీనివాసరావు, 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, యు.రామస్వామి, కెఎం.శ్రీనివాసరావు, రమణమూర్తి, ఉమామహేశ్వరరావు, డిసిహెచ్.వెంకటేశ్వరరావు, డి.శ్రీనివాస్, సిహెచ్.సన్యాసిరావు, ఎన్.రామారావు, వి.ప్రసాద్, రాజా, నాగేశ్వరరావు, గండి అప్పలనాయుడు సహా మొత్తం 26 మంది పోరాట కమిటీ నాయకులు అరెస్టయ్యారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక దివాలా కోరు విధానాలకు నిదర్శనమని, అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని కార్మిక నేతలు హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన గుణపాఠం చెబుతారన్నారు.

గాజువాక : పాత గాజువాక జంక్షన్‌లో వామపక్షాలతోపాటు టిడిపి, వైసిపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. మోడీ డౌన్ డౌన్, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలని, కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని నినాదాలు చేశారు. దీంతో ఇక్కడ మూడు కిలోమీటర్లు మేర ట్రాఫిక్ స్తంభించింది. వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. రాస్తారోకోనుద్దేశించి సిఐటియు రాష్ట్ర మిగతా 2లో..

స్టీల్‌ప్లాంట్ ఉద్యమకారులపై నిర్బంధం అమానుషం

వార్త 2లో..

రాజేష్ అదానీ, కరణ్ అదానీలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

డేటా కేంద్రం విశాఖకు తలమానికం

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో : విశాఖపట్నం డేటా కేంద్రం దేశానికి తలమానికం కానుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి వెల్లడించారు. మధురవాడలోని హిల్ నంబర్ 4లో 190 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్, టెక్నాలజీ బిజినెస్ పార్క్, అదానీ ఎంటర్ ప్రైజస్ లిమిటెడ్ చైర్మన్ రాజేష్ అదానీ, కరణ్ అదానీలతో కలిసి ముఖ్యమంత్రి బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖపట్నంలో 300 మెగా వాట్ల ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్, టెక్నాలజీ బిజినెస్ పార్క్ శంకుస్థాపన చేయడం గొప్ప శుభపరిణామమన్నారు. సింగపూర్ నుంచి సబ్ మెరైన్ కేబుల్‌ను విశాఖపట్నం తీసుకువచ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సబ్ మెరైన్ కేబుల్ రావడం డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం వల్ల ఇంటర్నెట్ డౌన్‌లోడ్ స్పీడ్ చాలా వేగాన్ని అందుకోవడం డౌన్ లోడ్ అవడం ఇక్కడ ఉన్న పరిశ్రమలకు మరియు ప్రజలకు గొప్ప వరం అవుతుందని వివరించారు. అదానీ గ్రూపు ఈ ప్రాంతంలో రూ.22 వేల కోట్ల పెట్టుబడి పెట్టి ఐటి అభివృద్ధికి గట్టిగా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బూడి ముత్యాలనాయుడు, బొత్స సత్యనారాయణ, విడదల రజని, గుడివాడ అమర్‌నాథ్, టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జెడ్‌పి చైర్‌పర్సన్ జె.సుభద్ర, విశాఖ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ, ఐటి పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికల్ వలవన్, ఐటి శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఐటి, పరిశ్రమల శాఖ కమిషనర్ ప్రవీణ్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

నడిరోడ్డుపై పసికందు

వార్త 3లో..

ఎదురు కాల్పుల్లో మావోయిస్టు మృతి

వార్త మెయిన్‌లో..

రౌడీషీటర్ దారుణ హత్య

వార్త 3లో..

ముఖ్యమంత్రికి ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : విశాఖపట్నం, విజయనగరం జిల్లాల పర్యటన అనంతరం విశాఖ విమానాశ్రయం చేరుకొని విజయవాడ బయలుదేరిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. బుధవారం సాయంత్రం 4:25 గంటలకు విశాఖ విమానాశ్రయానికి జగన్మోహన్‌రెడ్డి చేరుకున్నారు. అక్కడ మంత్రులు విడదల రజిని, గుడివాడ అమర్నాథ్, బొత్స సత్యనారాయణ, టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున, తదితరులు వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి ప్రత్యేక విమానంలో 4:30 గంటలకు విజయవాడ బయలుదేరి వెళ్లారు.

సుప్రీంకోర్టు ఉత్తర్వులతో బాబు బెంబేలు

మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : సుప్రీంకోర్టు బుధవారం ఇచ్చిన ఆదేశాలతో చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆరోపించారు. స్థానిక సర్క్యూట్ హౌస్ లో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సిట్ విచారణపై చంద్రబాబు హైకోర్టు నుంచి తెచ్చుకున్న స్టేను పక్కనపెట్టి విచారణను యథావిధిగా కొనసాగించుకోవచ్చని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని అమర్‌నాథ్ చెప్పారు. ఈ కేసు విచారణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని తెలియజేశారు. అవినీతి బాగోతం బయటపడుతుందోన్న భయంతో, ప్రజలను పక్కదారి పట్టించేలా మాట్లాడుతున్నారని విమర్శించారు.

వర్షాలతో స్వల్ప పంట నష్టం

- మూడెకరాల్లో వరి, 1500 ఎకరాల్లో మామిడి
- పరిహారానికి అడ్డొచ్చిన నిబంధనలు
- 15.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

బుచ్చయ్యపేట మండలంతో తడిసిన పంట

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి : జిల్లాలో మూడ్రోజులుగా కురుస్తున్న వర్షాలతో వరి, మామిడి రైతులకు స్వల్ప నష్టం జరిగింది. మూడెకరాల్లో కోసిన వరి పొలాల్లోనే తడిసింది. గాలి, వానకు 1500 ఎకరాల్లో మామిడి కాయలు రాలిపోయాయి. ప్రభుత్వ నిబంధనలు కఠినతరంగా ఉండడంతో పంటనష్టపోయిన రైతులకు పరిహారం అందే అవకాశంలేదు. పంటల ఫలసాయం చేతికిరావాల్సిన సమయంలో నష్టపోయిన రైతుకు పరిహారం చెల్లించి ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిబంధనల షాకుచూపి ఎగ్గొడుతోంది. బుచ్చెయ్యపేట, వి.మాడుగుల, రాంబిల్లి మండలాల్లో కోసిన వరి మూడెకరాలు తడిసింది. తడిసిన వరి పంట వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. జిల్లాలోని 20వేల ఎకరాల్లో మామిడి సాగవుతోంది. ఈ ఏడాది మామిడి పూత బాగుండడంతో దిగుబడులు ఎక్కువస్తాయని రైతులు ఆశపడ్డారు. మరికొద్ది రోజుల్లో మామిడి కాయలు కోయాల్సిన సమయంలో గాలితో వర్షం పడ్డంతో దాదాపు 1500 ఎకరాల్లో కాయలు రాలిపోయాయి. రైతులు నష్టపోయారు. కోత దశలో రాలిన మామిడి పంటకు ప్రభుత్వం నుంచి పరిహారం చెల్లించేందుకు నిబంధనలు అడ్డుగావున్నాయి. మామిడి పంట నష్టం ప్రభుత్వానికి నివేదించేందుకు ఉద్యానశాఖాధికారులు సమాచారం సేకరిస్తున్నారు. నక్కపల్లి, కోటవురట్ల, సబ్బవరం, కె.కోటపాడు, బుచ్చెయ్యపేట మండలాల్లో మామిడి పంటకు మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ఉక్కు ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ రాస్తారోకో

ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకునేందుకు ఎంతటి త్యాగానికైనా సిద్ధమన్నారు. మోడీ విధానాలు అప్రజాస్వామికమని, ప్రజలంతా భాగస్వాములు కావాలన్న ఐక్య నినాదంతో ఈ ఉద్యమాన్ని ఉధృతంగా ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. గాజువాక, కూర్మన్నపాలెం, అగనంపూడి, పెదగంట్యాడ ప్రాంతాల్లో జరిగిన రాస్తారోకోలకు ప్రజలు సహకరించారని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్‌చేశారు. దేశభక్తి ముసుగులో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను దక్షిణ కొరియా కంపెనీకి అమ్మాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చూస్తోందన్నారు.

గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, పోరాటాల ద్వారానే ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకోగలమన్నారు.

గాజువాకలో చేపట్టిన రాస్తారోకోకు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరై సంఘీభావం ప్రకటించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రజల సంపద అని, దీన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. ఉక్కు కర్మాగారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్‌పరం కానివ్వబోమన్నారు.

16 మంది అరెస్ట్

పాత గాజువాకలో రాస్తారోకో చేస్తున్న నాయకుల్లో 16 మందిని పోలీసులు అరెస్టు చేసి గాజువాక స్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేసిన వారిలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, సిపిఎం నాయకులు ఎం.రాంబాబు, నమ్మి రమణ, గుర్రప్ప, ఎం.శ్రీదేవి, లక్ష్మి, వై.లక్ష్మణ్, సిపిఐ నాయకులు సత్యనారాయణ, టిడిపి మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, వైఎస్‌ఆర్‌టియుసి నాయకులు మస్తానప్ప తదితరులు ఉన్నారు.

పెందుర్తి : 94వ వార్డు పరిధి వేపగుంట కూడలిలో వామపక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జోన్ కార్యదర్శి బి.రమణి మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్ వల్ల వేలాదిమందికి ఉపాధి దొరుకుతుందన్నారు. అటువంటి ప్లాంట్‌ను ప్రయివేటీకరించడం దుర్మార్గమన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వానికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వత్తాసు పలకడాన్ని ప్రజల గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అప్పలనాయుడు, రజిని, సిపిఐ నాయకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : మద్దిలపాలెం కూడలిలో సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యాన రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో చేస్తున్న వారిలో 25 మందిని పోలీసులు అరెస్టు చేసి ఎంవిపి.పోలీసుస్టేషన్‌కు తరలించారు.
అరెస్టు చేసిన వారిలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు పడాల రమణ, సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) జిల్లా కార్యదర్శి వై.కొండయ్య, సిపిఐ జిల్లా నాయకులు ఎం.మన్మథరావు, సిపిఎం జిల్లా నాయకులు వి.కృష్ణారావు, పి.పైడిరాజు, వి.నరేంద్ర కుమార్, సిఐటియు నాయకులు పి.మణి, బి.జగన్, పి.వెంకటరావు, ఆర్.లక్ష్మమూర్తి, కె.పెంటారావు తదితరులున్నారు.

వర్షాలతో స్వల్ప పంట నష్టం

నష్టం వాటిల్లింది.

బుధవారం ఉదయం 8.30 నుంచి సాయంత్రం ఐదు గంటల మధ్య జిల్లాలో 15.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా సబ్బవరం మండలంలో 51.2, అత్యల్పంగా రాంబిల్లిలో 1.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అనకాపల్లి జిల్లాలోని 24 మండలాల్లో సబ్బవరం మండలంలో 51.2, బుచ్చెయ్యపేటలో 9.6, రోలుగుంటలో 2, మాడుగులలో 9.6, కోటవురట్లలో 28.4, నర్సీపట్నంలో 3.6, రావికమతంలో 5, చోడవరంలో 35.8, అచ్యుతాపురంలో 3.4, ఎస్.రాయవరంలో 5.2, పాయకరావుపేటలో 2.2, మాకవరపాలెంలో 14.6, రాంబిల్లిలో 1.2, మునగపాకలో 14, పరవాడలో 35.2, నక్కపల్లిలో 9.2, సబ్బవరంలో 24.8, యలమంచిలిలో 32, అనకాపల్లిలో 38.2, కె.కోటపాడులో 8.2, నాతవరంలో 1.8, దేవరాపల్లిలో 2.2, కశింకోటలో 26.8, గోలుగొండలో 24.2, చీడికాడలో 18.2 మిల్లీమీటర్లు చొప్పున వర్షం కురిసింది.

స్టీల్‌ప్లాంట్ ఉద్యమకారులపై నిర్బంధం అమానుషం

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ, ఎంవిపి.కాలనీ : స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం బుధవారం రాస్తారోకోలు నిర్వహించిన ఉద్యమకారులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధం ప్రయోగించడాన్ని సిపిఎం విశాఖ, అనకాపల్లి జిల్లాల కార్యదర్శులు ఎం.జగ్గునాయుడు, కె.లోకనాథం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) జిల్లా నాయకులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు పడాల రమణ తీవ్రంగా ఖండించారు. మోడీ ప్రభుత్వం ద్రోహానికి మద్దతిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధం ఉందని ఎద్దేవా చేశారు. విశాఖపట్నంలో ఆకాశ మార్గంలో ముఖ్యమంత్రి వెళ్తే రోడ్డుపై నిరసనలు జరగకుండా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రికి నిలదీసే ధైర్యం లేక, పోరాటం చేసే వారిపై నిర్బంధం ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైసిపి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రయోజనాలు పట్టకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రానికి ఏకైక భారీ పరిశ్రమ అయినా స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం పోరాడే నాయకులను కూర్మన్నపాలెం, గాజువాక, కంచరపాలెం, జగదాంబ, మద్దిలపాలెం, ఆరిలోవ, మధురవాడ, భీమిలిలో అర్ధరాత్రి హౌస్ అరెస్టులు, రోడ్డుపైకి వచ్చిన రాస్తారోకోలు చేసిన వానిపై అరెస్టులు చేయడం దౌర్భాగ్యమన్నారు.

మద్దిలపాలెం కూడలిలో దొరికిన వారిని దొరికినట్లు వ్యాన్లలో ఎత్తి పడేశారని, మహిళలని కూడా చూడలేదన్నారు.

నిరసిస్తే అక్రమ అరెస్టులా : సిపిఐ

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిరసిస్తూ కార్మిక సంఘాల ఐక్యవేదిక, సిపిఐ, సిపిఎం, ఇతర వామపక్ష పార్టీలు నిర్ణయం మేరకు రాస్తారోకోలు చేస్తే పోలీసులు ఎక్కడికక్కడ నిర్బంధించడాన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి తీవ్రంగా ఖండించారు. సత్యనారాయణమూర్తిని ఆయన స్వగృహంలో తెల్లవారుజామున హౌస్ అరెస్ట్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజును హౌస్ అరెస్ట్ చేశారు.

నూతన ఇన్నోవా క్రిస్టా అమ్మకాలు ప్రారంభం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) తమ నూతన ఇన్నోవా క్రిస్టా (జెడ్ఎక్స్, వీఎక్స్) అమ్మకాలను ప్రారంభించిందని సంస్థ సేల్స్, స్ట్రాటజిక్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు. ఈ వాహనం మెరుగైన ఫ్రంట్ ఫేసిమా కలిగి ఉంటుందన్నారు. దీనిని కఠినమైన, ధృడమైన ప్రదర్శన కోసం నిర్దిష్టమైన ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినట్లు తెలిపారు. భారతీయ కుటుంబాలు, వ్యాపారవేత్తలు, కార్పోరేట్ అవసరాలను తీరుస్తుందని పేర్కొన్నారు. నూతన ఇన్నోవా క్రిస్టాను రూ. 50వేలు చెల్లించి బుక్ చేసుకోవచ్చని తెలిపారు. వినియోగదారులు డీలర్ అవుట్‌లెట్లతో పాటుగా ఆన్‌లైన్‌లోనూ బుక్ చేసుకోవచ్చని వివరించారు.

762వ రోజుకు జెఎసి దీక్షలు

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : విశాఖ స్టీల్‌ప్లాంట్ ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కార్మిక, ప్రజాసంఘాల జేఏసీ చేపట్టిన దీక్షలు బుధవారం నాటికి 762వ రోజుకు చేరాయి. దీక్షల్లో హెచ్‌పిసిఎల్ ఐఎన్‌టియుసి నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు ఎస్.తాతబాబు, ప్రధాన కార్యదర్శి ఎం.హరి మాట్లాడుతూ, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్రస్థాయిలో ఉద్యమం ప్రారంభమైందన్నారు. ఇక కేంద్రం వెనక్కి తగ్గక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.గోపి, వి.కనకరాజు, పి.మహేష్ పాల్గొన్నారు.

7న జిల్లా చిల్డ్రన్ చెస్ టోర్నమెంట్

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ, ఎంవిపి.కాలనీ : విశాఖ జిల్లా చిల్డ్రన్ చెస్ టోర్నమెంట్‌ను ఈ నెల 7వ తేదీన నిర్వహిస్తున్నట్లు అల్ విశాఖ చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.మణికంఠరావు తెలిపారు. సీతమ్మధార సామాజికభవన్‌లో అండర్ 7, 9, 11, 13, 15, 17 విభాగాలలో బాలురు, బాలికలకు చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, ఆయా విభాగాల్లో మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన విజేతలకు మెమోంటోలు అందచేస్తామని ప్రకటించారు. 2006 జనవరి 1 తరువాత పుట్టిన బాల బాలికలు ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు అర్హులని, ఈ నెల 6న సాయంత్రం 5 గంటలలోపు ఎపి చెస్ ఓఆర్‌జీ ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9848460137, 9989971232 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

CHANGE OF NAME

I, Silla Pravanya Reddy (old name)
W/o.Savanam Vijai Sekhar Reddy
resident of : 38-39-30/1,
Bapujinagar, 104 area,
Visakhapantam.
Change my name from
Silla Pravanya Reddy (old name) to
Savanam Pravanya Reddy (New Name).
Henceforth I am being called as
Savanam Pravanya Reddy
W/o.Savanam Vijai Sekhar Reddy
for all purpose

పబ్లిక్ నోటీస్

నా క్లయింటు అయిన శీరంరెడ్డి జోగినాయుడు, తండ్రి (లేటు) నూకరాజు ఏజన్సీ లక్ష్మీపురం, గొలుగొండ మండలం, అనకాపల్లి జిల్లా వారి భోగట్టాపైని యీ నోటీసు జారీ చేయడమైనది. నా క్లయింటు, ఏజన్సీ లక్ష్మీపురం గ్రామములో ఉన్నటువంటిన్నూ శ్రీనర్సీపట్నం సం॥లో దస్తావేజు నెం. 4033/2015రు క్రయ దస్తావేజు మూలంగా పెంటపాటి వెంకట సత్యనారాయణమూర్తి వగైరాల మూలంగా రీగుబల్ల అమరావతి, భర్త సాంభమూర్తి, చీడ నాగాపురం గ్రామం, గొలుగొండ మండలం వారు క్రయం పొంది, వారి హక్కు అనుభవములో యీ దిగువ షెడ్యూలు ఆస్తిని మా క్లయింట కొనుగోలు చేయుటకు సదరు అసామితో ఒప్పందం కుదుర్చుకొని, రిజిష్టర్డు క్రయ దస్తావేజు వ్రాయించు కొనుటకు సిద్ధముగా యున్నాడు. కావున, యీ క్రింది ఆస్తికి సంబంధించి ఎటువంటి తనఖాలు, హామీలు, క్రయ అగ్రిమెంట్స్, క్రయముగాని, కోర్టు జప్తులు వగైరా అన్యాక్రాంతములు ఏమైనా ఉన్నయెడల, సదరు క్లెయిమ్‌లు యిప్పటి నుండి వారం రోజులులోగా నాకు గాని, నా క్లయింటుకు గాని, స్వయంగా గాని, ఉత్తర పత్యురములు ద్వారా గాని తెలియ జేయవలెను. లేనియెడల యీ దిగువ ఆస్థికి సంబంధించి ఎటువంటి క్లయిములు, ఆక్షేపణలు లేవని భావించి, యీ ఆస్థిని నా క్లయింటు క్రయపరుచు కొనగలవాడని తెలియజేయడమైనది.

<u>షెడ్యూలు</u>

అనకాపల్లి, నర్సీపట్నం సు॥రి॥ గొలుగొండ మండలం, ఏజన్సీ లక్ష్మీపురం పంచాయితీ మరియు గ్రామం తాలూకా జిరాయితీ సర్వే నెం. 55, 9వ వార్డు వెలమవీధి, ఆర్ అండ్ బి రోడ్డుకు దక్షిణశ్రేణిని గల డో.నెం. 7-24 దారిని గల శిథిలావస్థలో వున్న ఖాళీ స్థలం విస్తీర్ణం 135 చ॥గ॥ లేక 112.56 చ॥మీ.
<u>తూర్పు:</u> మాలిగట్టి పైడిరత్నంగారి యింటికి యీ ఆస్థిని జాయింటు గోడ
<u>దక్షిణం:</u> పెంటపాటి వారి తాలూకా మిగతా స్థలం
<u>పడమర:</u> చిటికెల సత్యమూర్తి, సుర్ల ఆశయ్యనాయుడు వగైరాల యిల్లు
<u>ఉత్తరం</u> : కొయ్యూరు పోవ ఆర్ అండ్ బి రోడ్డు

POKKUNURI NAGESWARA RAO
Advocate,Behind Old Muncipal Office,
Narsipatnam - 531116
Anakapalli Dist.
Cell : 9290143865, 7989358193

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT: VISAKHAPATNAM
E.A.166/2022 in E.P. 44/2019 in I.A.2454/2017 in O.S.124/1986

<u>**Between:**</u>
Gottumukkala Satyanarayana Raju (died) & 2 others
...Petitioners/Plaintiffs/D.Hrs

<u>**And:**</u>
Gottumukkala Bharadwaja Raju and 54 others
...Respondents/Defendants/J.Drs

<u>**NOTICE**</u>

To,
<u>R-5</u> : Penmatsa Narisimha Raju, S/o. Srirama Murty,Hindu, aged 57 yrs, R/at. D.No.4-1/107, C-3403, Comfort Homes, Purushothapuram, Sujatha Nagar, Pendurthi, Visakhapatnam-530051.
<u>R-15</u> : Vuyyuru Srinivasa Rao, S/o. Vuyyuru Sankara Narayana, Hindu, aged not known, R/at.Jajivanipalem Village, Desapatrunipalem, Paravada Mandalam, Visakhapatnam District.
<u>R-23</u> : Bakki Daniyol Prem Sundar, S/o. B. Viswanadham, Hindu, aged 57 years, R/at.50-40-27/1/1, TPT Colony, Press Choice Bakery, Opp: Seethammadhara, Visakhapatnam.
<u>R-39</u> : Majji Syama Sundara Rao, S/o. Majji Naidu, Hindu, aged 71 years, R/at.9-9-12, Jajulavanipalem, Gajuwaka, Visakhapatnam-26.
<u>R-43</u> : Kalakoduvath Narayana Sekhar, S/o. Vilam Narayana, Hindu, aged 46 years, R/at.D.No.1-87, Jajulavanipalem, Desapatrunipalem Post, Paravada Mandal, Visakhapatnam.
<u>R-55</u> : Chodipilli China Latchiraju, S/o. Ch. Dharmaraju, aged 65 years, R/at Jajulavanipalem, H/o.Desapatrunipalem, Paravada Mandal, Visakhapatnam-531 021.

The Petitioners/Plaintiffs/D.Hrs herein have filed the present petition against the Respondents/Defendants/J.DRs praying the Hon'ble Court to issue notices to the Third Parties/Obstructers and make a detailed enquiry regarding the invalid and created documents executed by 1st and 2nd J.Dr in favour of third parties/Obstructers and declare that the said sale deeds are invalid and that the third parties who are obstructers are not the owners of the property as the said sale deeds are invalid and deliver the vacant possession of the E.P. schedule property to the petitioners/D.Hr No.2 & 3 by removing constructions if any as per the terms of the preliminary and Final Decree dated 09-02-2018. Now the above petition is posted for appearance of the respondents No.5, 15, 23, 39, 43 and 55 by way of notice through paper publication and posted the matter to **19-06-2023.**

As such you are hereby directed to appear on **19-06-2023** by **10:30 A.M.** either personally or by an Advocate before the above said Hon'ble Court without fail, failing which you will be set ex-parte and the matter will be decided as prayed for, in your absence.

R.K. MISRO, Advocate
Visakhapatnam, Cell:9393112360

మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
<u>సి.ఎమ్.ఎ. 11/22</u>

బిట్వీన్:
బండి సత్యన్నారాయణ మరియు ఇతరులు **-అప్పిలెంట్**
మరియు
సాగిరాజు అప్పల నరసింహరాజు **-రెస్పాండెంట్**
టు:
సాగిరాజు అప్పల నరసింహరాజు,
S/o. వెంకటపతిరాజు,
వయస్సు 72 సం॥రంలు,
ఎ.ఎస్.ఆర్.నగర్, సీతమ్మధార, విశాఖపట్టణం.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం మీరు లోయర్ కోర్టులో యిచ్చిన అడ్రస్‌కు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను, ఆ అడ్రస్ అసంపూర్ణంగా ఉండుట వల్ల, ఆ అడ్రస్‌కు నోటీసులు సర్వ్ కాకపోవటం వల్ల శ్రీ కోర్టు వారు **ది. 12-05-2023 సం॥రం తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారు ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరు కావలయును. అట్లు కాని యెడల అప్పీల్‌ను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచటమైనది.

రెడ్డిపల్లి సీతన్న
కె.నారాయణరెడ్డి
అడ్వకేట్స్, పిఠాపురం
సెల్: 9848562162
పిఠాపురం
తేది.03-05-2023

మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
<u>సి.ఎమ్.ఎ. 10/22</u>

బిట్వీన్:
బండి సత్యన్నారాయణ మరియు ఇతరులు **-అప్పిలెంట్**
మరియు
సాగిరాజు సూర్యామణి **-రెస్పాండెంట్**
టు:
సాగిరాజు సూర్యామణి,
W/o. అప్పల నరసింహరాజు,
వయస్సు 65 సం॥రంలు,
ఎ.ఎస్.ఆర్.నగర్, సీతమ్మధార, విశాఖపట్టణం.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం మీరు లోయర్ కోర్టులో యిచ్చిన అడ్రస్‌కు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను, ఆ అడ్రస్ అసంపూర్ణంగా ఉండుట వల్ల, ఆ అడ్రస్‌కు నోటీసులు సర్వ్ కాకపోవటం వల్ల శ్రీ కోర్టు వారు **ది. 12-05-2023 సం॥రం తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారు ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరు కావలయును. అట్లు కాని యెడల అప్పీల్‌ను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచటమైనది.

రెడ్డిపల్లి సీతన్న
కె.నారాయణరెడ్డి
అడ్వకేట్స్, పిఠాపురం
సెల్: 9848562162
పిఠాపురం
తేది.03-05-2023

IN THE HONOURBLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
<u>I.P.No. 13 / 2023</u>

<u>**Between:**</u>
Sri Peddada Venkata Sai Ganesh, S/o. Peddada Veera Venkata Prasada Rao, Hindu, aged about 40 years, R/o. D.No. 11-4-4/23, Flat No. 404, East Coast Residency Rockdale Layout, Behind Seven Hills Hospital old Gate, Maranipeta, Visakhapatnam - 530002.
. . . Petitioner

<u>**And:**</u>
1.Smt. Nomula Suneetha, W/o. Srinivas, Hindu, aged about 42 years, R/o. D.No. 45-5-46/19 Aruna Apartment, Railway New Colony, Visakhapatnam-16.
2. Kollapu Devaraju, S/o. Gandhi, Hindu, aged about 42 years R/o. D.No. 15-2-14, Century Club area, Maharanipeta, Visakhapatnam-2 ...Respondents

<u>**GENERAL NOTICE**</u>

All the General public are hereby informed you that petitioner filed above case against the respondents before the Honourable II addl senior civil judge court at visakhapatnam praying that the Honourable Court declare him as insolvent, the above matter stands posted to **<u>04-05-2023 at 10-30 A.M.</u>** for your appearance if any body have objections they are at liberty to appear before the Honourable Court either in person or through advocate.
(By Court of the Honourable Court)

P.R.VARMA Advocate,
Visakhapatnam,
Cell: 9581216987

అర్ధరాత్రి అరెస్టులు, నిర్బంధాలు

రాస్తారోకోలో పాల్గొనకుండా వామపక్ష పార్టీల నేతలకు పోలీసుల మోకాలడ్డు

భీమిలి, మధురవాడల్లో పోలీసుల నిర్బంధంలో ఉన్న వామపక్ష పార్టీల నేతలు

ప్రజాశక్తి -తగరపువలస : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త రాస్తారోకోకు వామపక్షాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళవారం అర్ధరాత్రి నుంచే సిపిఎం, సిపిఐ నేతలను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకుని గృహనిర్బంధం, అరెస్టులు చేశారు. మంగళవారం రాత్రితోపాటు బుధవారం ఉదయం కూడా అరెస్టులు కొనసాగాయి. అర్ధ రాత్రి అరెస్టయిన వారిలో సిపిఎంం భీమిలి జోన్ నాయకులు ఆర్ఎస్ఎన్ మూర్తి, రవ్వ నరసింగరావు, సిపిఐ నాయకులు అల్లు బాబూరావు ఉన్నారు.కాగా బుధవారం చిట్టివలస జ్యూట్ కార్మికవాడలో ఉన్న సిపిఎం నేత ఎస్ అప్పలనాయుడు, తగరపువలస సిఐటియు కార్యాలయంలో ఎస్ శ్రీనివాసవర్మను పోలీసులు అరెస్ట్ చేశారు.అరెస్ట్ చేసిన నాయకులను బుధవారం మధ్యాహ్నం రెండు గంటల తర్వాత విడుదల చేశారు.. కాగా ముందస్తు అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలను వామపక్ష నేతలు ఖండించారు.

మధురవాడ : స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు వామపక్షాల రాస్తారోకో పిలుపు, మరోవైపు సిఎం జగన్ విశాఖ పర్యటన నేపథ్యంలో ముందుస్తు చర్యల్లో భాగంగా మంగళవారం అర్ధరాత్రి నుంచే పిఎం పాలెం పోలీసులు సిపిఎం, సిపిఐ నేతలను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. సిపిఎం, సిపిఐ జోన్ కమిటీ కార్యదర్శులు డి అప్పలరాజు, వి సత్యనారాయణ, పి రాజుకుమార్‌లను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా పోలీసు చర్యలను ఖండించిన వామపక్ష పార్టీల నేతలు, స్టీల్‌ప్లాంట్ కాపాడుకోవాలనే చిత్తశుద్ధి రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వానికి ఉంటే ఇలా బిజెపి మెప్పుకోసం అరెస్టలకు పాల్పడి ఉండేది కాదని, దీని పర్యావసాన ఫలితాలు వచ్చే ఎన్నికల్లో రుచిచూస్తారని హెచ్చరించారు.

ఎస్.రాయవరం: స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త రాస్తారోకోలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజును ధర్మవరం అగ్రహారం గ్రామంలో పోలీసులు గృహ నిర్బంధం చేశారు.

ఎనిమిది గంటల పని విధానం అమలుకు ధర్నా

తారాచంద్ లాజిస్టిక్‌లో కాంట్రాక్టు కార్మికులతో వెట్టిచాకిరీపై ఆందోళన

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ సెంట్రల్ డిస్పాచ్ యార్డు(సిడివై)లోని తారాచంద్ లాజిస్టిక్ కంపెనీలో ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు ఒ.వి.రావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ సిడవైలో ఆటవిక రాజ్యం నడుస్తోందని, ఇక్కడి కార్మికులతో కాంట్రాక్టర్లు వెట్టిచాకిరీ చేయిస్తున్నా ఉక్కు యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. కార్మికులు ధర్నా కూడా చేయకుండా గేట్లు మూసివేసి, పరోక్షంగా తారాచంద్ యాజమాన్యానికి ఉక్కు యాజమాన్యం కొమ్ముకాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ప్రభుత్వరంగ సంస్థకు అనుబంధంగా ఉన్న కాంట్రాక్టర్ వద్ద ఎనిమిది గంటల పని దినం అమలు కోసం కార్మికులు పోరాటం చేయాల్సిన పరిస్థితులు నెలకొనడం దురదష్టకరమన్నారు.

మరో వైపు ఎనిమిది గంటల పని విధానం అమలుకు ప్రశ్నించిన కార్మికులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, విధుల నుంచి తొలగిస్తామని కాంట్రాక్టర్లు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితిలో మార్పు రాకపోతే ప్లాంట్ వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నమ్మి రమణ. జి శ్రీనివాసరావు, వి వరహాలు, కెపి సుబ్రమణ్యం, ఎన్ కృష్ణ. పి మసేను, కె సత్యవతి, ఎ అప్పారావు, ఎ శ్రీ ను, పి నారాయణరావు పాల్గొన్నారు.

నడిరోడ్డుపై పసికందు!

తోటగరువులో అమానవీయ ఘటన

రోడ్డుపై పడేసిన ఆడశిశువు

ప్రజాశక్తి - ఆరిలోవ : అప్పుడే పుట్టిన ఆడశిశువును నడిరోడ్డుపై విసిరేసిన అమానవీయ ఘటన ఆరిలోవ తోటగరువులో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు గమనించే సరికే శిశువు మృతి చెందడంతో శాపనార్ధాలు పెడుతూ పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు విచారించగా, అసలు విషయం తెలిసొచ్చింది. ఆరిలోవ ఎస్.ఐ.అప్పారావు తెలిపిన వివరాలివి.

రవీంద్రనగర్ ప్రాంతానికి చెందిన శివ కాకినాడలోని కోరంగి ప్రాంతంలో ఓ హాస్టల్‌లో వంటమనిషిగా విధులు నిర్వర్తించేవాడు. అదే హాస్టల్‌లో ఇంటర్ చదువుతున్న యువతితో పరిచయం ఏర్పడి, అదికాస్తా ప్రేమగా మారి శారీరకంగా దగ్గరయ్యారు. దీంతో గర్భం దాల్చిన యువతిని రెండు నెలల క్రితం కాకినాడ నుంచి తోటగరువు తీసుకొచ్చి ఇక్కడ ఒక ఇంట్లో అద్దెకు దిగారు. బుధవారం ఉదయం ఏడున్నర గంటల ప్రాంతంలో యువతికి పురిటి నొప్పులు రావడం, సుఖప్రసవంతో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. పుట్టిన బిడ్డను ఏం చేయాలో పాలుపోని పరిస్థితుల్లో, శిశువు బొడ్డును గోడ అంచుతో కోసేసి, కాగితంలో చుట్టేసి ప్లాస్టిక్ సంచిలో ఉంచి రోడ్డుపై పడేసారు. అక్కడున్న వారు రోడ్డుపై శిశువును గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. అనుమానస్పదంగా ఉన్న దివ్యను నిలదీయగా ఆమె ఒప్పుకుంది. రోడ్డుపై ఉన్న శిశువును కెజిహెచ్‌కు తరలించగా,. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. సమాచారం తెలుసుకున్న పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యసిబ్బంది దివ్యను చికిత్స నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. ఆరిలోవ పోలీసులు దీనిపై విచారణ చేపట్టారు.

5న జాబ్‌మేళా

ప్రజాశక్తి- కంచరపాలెం : విశాఖపట్నంలోని పలు సంస్థలలో ఉద్యోగాల భర్తీకి కంచరపాలెంలోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయాలు (క్లారికల్, టెక్నికల్) సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 5న శుక్రవారం ఉదయం 10 గంటలకు మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారులు సిహెచ్ సుబ్బిరెడ్డి, కె సుధ తెలిపారు. డిక్సన్ మ్యానుఫ్యాక్చరింగ్ లిమిటెడ్ (తిరుపతి)లో ఆపరేటర్/అసెంబ్లర్ ఉద్యోగాలు 100 ఖాళీల భర్తీకి పదవ తరగతి/ఇంటర్/ఏదైనా డిగ్రీ చేసిన 18-30 వయస్సు కలిగిన అభ్యర్ధులు అర్హులన్నారు. నెలకు రూ.14 వేలు జీతం ఇతర బెనిఫిట్స్ ఉంటాయన్నారు. ల్యాండ్ మార్క్ గ్రూపు (మాక్స్ పాసన్) సంస్థలో కస్టమర్ రిప్రజెంటేటివ్ ఎగ్జిక్యూటివ్/ క్యాషియర్/పార్ట్ టైమర్స్ 40 ఖాళీల భర్తీకి పదవ తరగతి/ ఇంటర్/ ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన 18-28 వయస్సు గలవారు అర్హులు. వీరికి నెలకు రూ.15 వేలు జీతం ఉంటుందన్నారు. ఆరోవాన సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో జూనియర్ క్యాడ్ ఇంజనీర్ ఉద్యోగాలు 30 ఖాళీల కొరకు డిప్లమో/ బీటెక్ అర్హత కలిగి 18-30 వయస్సు గలవారు అర్హులు.వీరికి 15, వేలు జీతం ఉంటుందన్నారు. ఎక్స్లెస్ బీస్ కం ఎక్స్లెస్ సంస్థలో వేర్ హౌస్ అసోసియేట్స్ ఉద్యోగాలు 10 ఖాళీల కు పదవ తరగతి/ ఇంటర్/ ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన 18-35 వయస్సు గలవారు అర్హులు వీరికి రూ.12, వేలు జీతం రూ.2వేలు అటెండెన్స్, బోనస్, పిఎఫ్, ఈఎస్ఐ, నైట్ అలవెన్సెస్ ఉంటాయన్నారు. రాక్‌మాన్ ఇండస్ట్రీస్ సంస్థలో టెక్నీషియన్స్, జూనియర్ ఇంజనీర్స్ ఉద్యోగాలు 50 ఖాళీల కొరకు ఐటిఐ, డిప్లమో అర్హత కలిగి 18-25 వయస్సు గలవారు అర్హులు. వీరికి నెలకు రూ.14, వేలు జీతం చెల్లిస్తారు. . ఖజానా జ్యువెలర్స్ సంస్థలు సేల్స్ ఎగ్జిక్యూటివ్, క్యాషియర్ ఉద్యోగాలు 80 ఖాళీల కొరకు ఇంటర్, ఏదైనా డిగ్రీ అర్హత గల 18-32 వయస్సు కలిగిన వారు అర్హులు వీరికి నెలకు రూ.17, వేల నుండి రూ.20, వేలు జీతం ఇన్సెంటివ్స్ ఉంటాయన్నారు.

కాన్సెంట్రిక్స్ సంస్థలో వాయిస్ ప్రాసెస్ (ఇంగ్లీష్, హిందీ స్పీకింగ్ స్కిల్స్) ఉద్యోగాలు 50 ఖాళీల కొరకు ఇంటర్/ఏదైనా డిగ్రీ అర్హత గల 18-28 వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులు వీరికి నెలకు రూ.15 వేలు జీతం ఉంటుంది. ఎక్స్ టెక్ బెస్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో ఎన్‌డిటి ట్రైనీస్ ఉద్యోగాలు 10 ఖాళీలకు ఐటిఐ, డిప్లమో మెకానికల్,సివిల్ అర్హత కలిగి 21 2 8 వయస్సు గలవారు అర్హులు. నెలకు రూ.12 వేలు జీతం అలవెన్సెస్ చెల్లిస్తారు.. ఐనాక్స్ సంస్థలో గెస్ట్ సర్వీస్ అసోసియేట్స్/ క్యాషియర్ ఉద్యోగాలు 15 ఖాళీల కొరకు పదవ తరగతి ఇంటర్, ఏదైనా డిగ్రీ అర్హత కలిగి 18-25 వయస్సు గలవారు అర్హులు. వీరికి నెలకు రూ.12,500 జీతం ఉంటుందన్నారు. వైఎస్‌కే ఇన్ఫోటెక్ విశాఖపట్నం సంస్థలో ఐటిఐ సపోర్టర్స్, టెక్నీషియన్స్, జూనియర్ ఇంజనీర్స్, ఉద్యోగాలు 150 ఖాళీలభర్తీకి పదవ తరగతి, ఇంటర్, ఏదైనా డిగ్రీ, ఐటిఐ డిప్లమో బిటెక్ అర్హత కలిగిన 18- 35ఏళ్ల వయస్సు గలవారు అర్హులు. వీరికి నెలకు రూ.15 వేలు జీతం చెల్లిస్తారు. అర్హత, ఆసక్తిఉన్న అభ్యర్థులు ముందుగా తమ వివరాలను ncs.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని బయోడేటా, సర్టిఫికెట్లతో జాబ్ మేళాకు హాజరు కావలసిందిగా కోరారు

అసంక్రమిత వ్యాధులపై ఇంటింటా సర్వే

ప్రజాశక్తి -మధురవాడ : స్థానిక పిహెచ్‌సి పరిధిలో అసంక్రమిత వ్యాధులపై ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి తెలిపారు. ఇందులో భాగంగానే ఏడో వార్డు వాంబే కాలనీలో పిహెచ్‌సి వైద్యసిబ్బంది ఇంటింటికి వెళ్లి, ఆయా ఇళ్లలో అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయం, హార్మోన్ సమస్యలు, రక్తహీనత, కేన్సర్, మానసిక వ్యాధులు, కిడ్నీ, గుండె, దంతాలు తదితర వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి, ఎన్‌సిడిసిడి యాప్‌లో నమోదు చేసి ప్రతి ఒక్కరికీ ఒక గుర్తింపు నెంబరు(ఐడి) ఇస్తారన్నారు. దీనికి గాను ఆధార్‌తో మొబైల్ నెంబరును అనుసంధానించాల్సి ఉంటుందన్నారు. లేకుంటే సంబంధిత వ్యక్తులు ఒటిపి చెప్పాలన్నారు. సర్వేకు ప్రతిఒక్కరూ సహకరించాలని డాక్టర్ ప్రశాంతి కోరారు.ఈ సర్వే ఆధారంగా నమోదు చేసిన వివరాల ఆధారంగా ముున్ముందు అనారోగ్య సమస్యలతో ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో ఎక్కడికి వెళ్లినా, ఈ ఐడి నెంబరు నమోదు చేయగానే రోగికి సంబంధించిన పూర్వ అనారోగ్య సమస్యలు, వాడిన మందులు,ఏయే ఆసుపత్రుల్లో చికిత్స పొందారో పూర్తి సమాచారం తెలుస్తుందని, తద్వారా వైద్యం చేయడానికి సులభమౌతుందన్నారు. వైద్య సిబ్బంది లక్ష్మీ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రౌడీషీటర్ దారుణ హత్య

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆరిలోవ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ దారుణ హత్యకు గురైన ఘటన ఆరిలోవ, బాలీజీనగర్ సులబ్ కాంప్లెక్స్ వద్ద మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత చోటు చేసుకుంది. దీనికి సంబందించిన వివరాలివి.

ఆరిలోవ కాలనీ, దుర్గాబజార్ ప్రాంతానికి చెందిన ఇడసమండల ఆదినారాయణ(29) అలియాస్ ఆది తల్లిదండ్రులతో నివాసం ఉంటున్నాడు. ప్రస్తుతం రౌడీషీట్ ఉంది. బాలాజీనగర్, జివియంసి సులాబ్ కాంప్లెక్స్ వద్ద మంగళవారం అర్ధరాత్రి బాలాజీనగర్‌కు చెందిన జగదీష్(21), శివ అనే ఇద్దరు యువకులు మద్యం తాగుతుండగా, అదే సమయంలో అటుగా బైక్‌పై వెళ్తున్న ఆది ఆగి, మద్యం మత్తులో అక్కడున్న ఇద్దరి యువకులతో గొడవ పెట్టుకున్నాడు. ముగ్గురు మధ్య వాగ్వివాదం చివరకు మద్యం మత్తులో ఉన్న ముగ్గురు కొట్టుకున్నారు. జగదీష్, శివలు ఇద్దరూ కర్రతో ఆదినారాయణ తలపై గట్టిగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఆరిలోవ సిఐ సోమశేఖర్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి, ఘటనకు సంబంధించిన సమాచారం సేకరించారు. మృతదేహాన్ని కెజిహెచ్‌కు తరలించారు. మృతుని తండ్రి బంగారయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

రోడ్డు ప్రమాదంలో ఆర్మీ ఉద్యోగి దుర్మరణం

మృతుడు భరద్వాజ్

ప్రజాశక్తి -ఆనందపురం: ఆనందపురం వద్ద జాతీయ రహదారిపై బుధవారం వేకువజామున రెండున్నర గంటల సమయంలో వేములవలస వెంకటేశ్వర స్కూల్ సమీపాన జరిగిన రోడ్డు ప్రమాదంలో భీమిలి మండలం చిప్పాడ గ్రామానికి చెందిన సరగడ భరద్వాజ్ (25) ఆర్మీ ఉద్యోగి దుర్మరణం పాలయ్యాడు. పెందుర్తి నుండి శ్రీకాకుళం వైపు జాతీయ రహదారిలో రాంగ్ రూట్లో కారును ఢీకొన్న ఘటనలో తీవ్రగాయాలైన భరద్వాజ్‌ను విశాఖ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడు భరద్వాజ్ ఇండియన్ ఆర్మీలో ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్లో ఆరేళ్లుగా విధులు చేస్తున్నారు. పండగకు పది రోజులు సెలవు తీసుకుని స్వగ్రామానికి వచ్చిన ఆయన ఇలా రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడడంపై కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతుని సోదరుడు ఫిర్యాదు మేరకు సిఐ రామచంద్రరావు ఆదేశాలతో ఎస్ఐ నరసింహమూర్తి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ ఢీకొని వివాహిత మృత్యువాత

ప్రజాశక్తి - ఆరిలోవ : రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి చెందిన ఘటన మంగళవారం తెల్లవారు జామున దీనదయాల్‌పురం, బిఆర్‌టిఎస్ రోడ్డు వద్ద చోటు చేసుకుంది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలివి.. దీనదయాల్‌పురం రామలక్ష్మీపురం ప్రాంతానికి చెందిన మొకర రమాదేవి(43) బుధవారం తెల్లవారు జామున పాలు ప్యాకెట్ కోసం బిఆర్‌టిఎస్ రోడ్డును దాటుతూ అవతల వైపుకు వెళు తున్నారు. అదే సమయంలో హనుమంతువాక వైపు నుంచి ద్విచక్రవాహనం ఆమెను ఢీకొనడంతో తలకు బలమైన గాయమై మృతి చెందింది. మృతురాలి భర్త రామారావు ఫిర్యాదు మేరకు ఆరిలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీకాకుళం వాసి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-మధురవాడ : ఐదోవార్డు స్వతంత్ర్యనగర్, భరత్‌నగర్ పాలెంలో నివాసముంటున్న శ్రీకాకుళం జిల్లా లావేరు ప్రాంతానికి చెందిన గేదెల భరత్ (27) అనుమానాస్పదరీతిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భార్య కామాక్షి, కుమార్తె విష్ణువర్ధనితో కలిసి భరత్‌నగర్‌పాలెంలో నివాసముంటున్న భరత్, పిఒపి సిలింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి మిత్రులతో కలిసి బయటకు వెళ్లిన భరత్ తిరిగి ఇంటికి చేరుకోలేదు. అతనికోసం ఎదురుచూస్తుండగా, శ్రీకాకుళం జిల్లా లావేరు ప్రాంతంలో మృతి చెందినట్లు పోలీసులు సమాచారం ఇచ్చారని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ తెలిపారు. మృతికి కారణాలు తెలియరాలేదు.

కాంట్రాక్టర్‌పై చర్యకు క్లాప్ కార్మికుల ధర్నా

ధర్నా చేస్తున్న క్లాప్ కార్మికులు

ప్రజాశక్తి -కంచరపాలెం : జిఒ 7 ప్రకారం తమకు వేతనాలు చెల్లించని క్లాప్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం సాయంత్రం 52వ వార్డు, మర్రిపాలెం వుడా లేఅవుట్‌లోని పిఎఫ్ కార్యాలయం ఎదుట క్లాప్ కార్మికులు నిరసన చేపట్టారు. కనీస వేతనం రూ.18,500 చెల్లించాలని, తమ జీతాల నుంచి కట్ చేసిన పిఎఫ్, ఇఎస్ఐ నిధులు సంబంధిత ఖాతాలకు జమ చేయలేదని ఆరోపించారు. దీనిపై తగు చర్యల తీసుకోవాలని కోరుతూ పిఎఫ్. ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేశారు. జివిఎంసి పరిధిలోని ఎనిమిది జోన్లలోని క్లాప్ కార్మికులు నిరసనలో పాల్గొన్నారు.

ఘనంగా నర్సింగరావు జన్మదిన వేడుకలు

పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న నర్సింగరావు

ప్రజాశక్తి -గాజువాక : సాహితి కంప్యూటర్స్ అధినేత కరణంరెడ్డి నరసింగరావు జన్మదిన వేడుకలు పాత కర్నవానిపాలెంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేశారు. పలు వార్డుల్లో నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు గూటూరు శంకరరావు, సోంబాబు, సిరసపల్లి అప్పారావు ,రోహిణి, శ్రీరామమూర్తి, కట్టా పద్మ, గీతా సింగ్, జీలకర్ర రమణ భువనేశ్వరి, కోసూరు తాతారావు , పేర్ల అప్పారావు, పేర్ల సత్యారావు పాల్గొన్నారు..

ఎఐవైఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-పెందుర్తి :అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) 64వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని సుజాతనగర్, గిరిప్రసాధ్ కాలనీలో విశాఖ జిల్లా కన్వీనర్ వై.రాంబాబు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని యువతకు నాణ్యమైన విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాల కోసం పోరాటంతోపాటు, డ్రగ్స్, మద్యం మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు అవగాహన, చైతన్యం ఎఐవైఎఫ్ కల్పిస్తోందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీని కేంద్రంలో ప్రధాని మోడీ, ఇక్కడ రాష్ట్రంలో ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న మాటను సిఎం జగన్ అమలు చేయకుండా యువత జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీల అమలుకు, హక్కుల సాధనకు యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెందుర్తి ప్రాంతం కార్యదర్శి పవన్, అధ్యక్షులు లక్ష్మినరసింహ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమం ప్రారంభం

ప్రజాశక్తి - ఆరిలోవ : ముడసర్లోవ రోడ్డు రామలక్ష్మణాపురంలో వయోవృద్ధులకు, నర్సింగ్ అవసరమైన రోగులకు జెజికె వారాహి అనే పేరుతో వృద్ధాశ్రమాన్ని ఫిజియోథెరఫీ డిగ్రీ కోర్సు చదువుత్ను జె.పద్మప్రియ ప్రారంభించారు. 12 పడకలు ఆశ్రమాన్ని బుధవారం క్యూ వన్ ఆసుపత్రి న్యూరో ఫిజిషియన్ బి.సునీల్ కు మార్ ప్రారంభించారు. అనంతరం జె.పద్మప్రియ మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం జగ్గుపల్లి గోపాలక్రిష్ణ మెమోరియల్ అసోసియేషన్‌కు అనుబంధంగా, తల్లి జె.హేమలత ఆర్థిక సాయంతో జెజికె వారాహి హోమ్‌ను నిర్వహించనున్నట్టు తెలిపారు. వృద్ధులకు, రోగులకు సహాయపడాలనే కోరికను సఫలీకృతం చేసుకోవడానికి ఈ ఆశ్రమాన్ని ప్రారంభించామన్నారు. పేదలకు, ఆర్థికంగా వెనుక బడిన వారికి రుసుములో రాయితీ కల్పిస్తామన్నారు. ఈ ఆశ్రమంలో చేరేందుకు ఫోన్ 7993705834ను సంప్రదించాలని కోరారు.

పింఛన్ల సొమ్ములో చెత్త పన్ను కోత!

- లబ్ధిదారుల నుంచి నిర్బంధంగా వసూలు
- ఇదేంటని పింఛనుదారుల ఆవేదన, ఆక్రోషం
- పై అధికారుల ఆదేశాలంటున్న క్షేత్రస్థాయి సిబ్బంది
- అలాంటిదేమీ లేదు... చర్యలు తప్పవన్న అధికారులు

ప్రజాశక్తి - భీమునిపట్నం : పట్టణ, నగర ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా రుద్దిన చెత్త పన్ను బలవంతంగా వసూలుకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను అధికార యంత్రాంగం వినియోగించు కుంటోంది. ప్రభుత్వపరంగా ప్రజలకు ఏవిధంగా ఆర్థిక లబ్ధి చేకూరుతున్నా, వాటి నుంచి చెత్త పన్ను డబ్బులను కోత విధించి, మిగిలిన మొత్తం చెల్లించడం పరిపాటిగా మారింది. అయితే భీమిలి జోన్ పరిధిలో చెత్త పన్ను వసూలుకు అక్కడి అధికారుల ఆదేశాల మేరకు వాలంటీర్లు అనుసరిస్తున్న విధానమే ఇపుడు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. లబ్ధిదారులకు ఇస్తున్న సామాజిక పింఛన్ల మొత్తం నుంచి చెత్తపన్నును మినహాయించి, మిగిలిన సొమ్మును చెల్లిస్తుండడంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదేమిటని ప్రశ్నిస్తే, ఎక్కడ పింఛను అపేస్తారో, లేకుంటే ఎటువంటి అభ్యంతరాలు లేవనెత్తుతారేమోనని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే..

జివిఎంసి ఒకటోజోన్ పరిధిలో ఈనెల ఒకటిన వార్డు వాలంటీర్లు యథావిధిగా లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. రెండో వార్డు ఆదర్శ నగర్, అదే వార్డు యుపిహెచ్‌సి, జివిఎంసి లైబ్రరీ వెనుకనున్న ఇతర ప్రాంతాల్లో వృద్ధాప్య లబ్ధిదారులకు సంబంధిత వాలంటీర్ పింఛను డబ్బులు అందజేశారు. ఒక్కో లబ్ధిదారునికి నెలకు రూ.2,750 లు పింఛను డబ్బులు ఇవ్వాల్సి ఉండగా, వాటిలోంచి రూ.180కోత పెట్టి, రూ.2,570మాత్రమే చెల్లించారు. ఇదేమిటని కొందరు లబ్ధిదారులకు ప్రశ్నిస్తే, మార్చి, ఏప్రిల్, మే నెలలకు సంబంధించి నెలకు రూ.60 చొప్పున మూడు నెలల చెత్త పన్ను డబ్బులు రూ.180 మినహాయించి మిగిలిన డబ్బులు ఇచ్చామని తెలియడంతో లబ్ధిదారులు అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు పింఛను సొమ్ములు ఇస్తున్నామని వాలంటీర్లు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు.

భీమిలి జోన్ పరిధిలోని దాదాపు అన్ని జోన్ల పరిధిలోఇదే పరిస్థితి ఉందని తెలుస్తోంది. అంతేకాక ఈ ఒక్కసారే కాకుండా గతంలోనూ రెండు, మూడు దఫాల్లోనూ ఇలాగే పింఛన్ల సొమ్ము నుంచే చెత్తపన్నును మినహాయించు కున్నారని పలువురు లబ్ధిదారులు అంటున్నారు.

ఇదిలా ఉంటే చెత్తకు పన్ను వసూలు చేయడమే దుర్మార్గమని వాపమక్షాలతోపాటు ప్రజాసంఘాలు, విపక్షాలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో, చైతన్య వంతులైన

బాధ్యులపై చర్యలు

పింఛను మొత్తంలో నుంచి చెత్త పన్ను వసూలుకు ఉన్నతాధికారుల నుంచి ఎటువంటి ఆదేశాలు, సూచనలు ఇవ్వలేదు. అలా వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత సచివాలయ శానిటరీ సెక్రటరీలపై చర్యలు తీసుకుంటాం .

బొడ్డేపల్లి రాము, జివిఎంసి, ఒకటో జోన్ కమిషనర్ భీమునిపట్నం

లబ్ధిదారునికి పింఛను సొమ్ము ఇస్తున్న వాలంటీరు

అనేక మంది చెత్తపన్ను చెల్లించడం లేదు, దీనిపై ప్రభుత్వమే దిగివచ్చి, చెత్తపన్నును రద్దు చేయాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్న నేపథ్యంతో తమ చేతిలో డబ్బులు ఉన్నాయి కదాయని ఇలా పింఛనుదారులకు ఇవ్వాల్సిన సొమ్ముల్లోంచి చెత్తపన్నును కోత పెట్టడం దుర్మార్గమని పలువురు మండిపడుతున్నారు. చెత్త పన్ను వసూలుకు టార్గెట్లు పెట్టిన అధికారులు, వాటి వసూలుకు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లుపై ఒత్తిడి చేయడంతోపాటు ఒక్కో సచివాలయం, వాలంటీరు పరిధిలో రోజుకు కనీసం రూ. ఐదు వేలు చెత్త పన్ను వసూలు చేయాలని టార్గెట్ పెట్టడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో ఇలా చేస్తున్నారని తెలుస్తోంది. ఇటు లబ్ధిదారులకు సర్ధిచెప్పలేక, అటు అధికారుల ఒత్తిళ్లను తట్టుకోలేక మధ్యలో నలిగిపోతున్నామని పలువురు వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా బయటకు వస్తే తమను బాధ్యులను చేసి చర్యలు తీసుకుంటున్నారని పలువురు వాలంటీర్లు వాపోతున్నారు.

ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన వైసిపి ముఖ్యనేతలు

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ : ఉత్తరాంధ్ర పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని బుధవారం ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పనులకు శ్రీకారం చుట్టడంతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కల నెరవేరిందన్నారు.

సీతమ్మధార : విశాఖ పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్‌ను వైసిపి ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు, మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి భోగాపురంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించి సత్కరించారు.



ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందిస్తున్న కెకె.రాజు, శ్రీధర్‌రెడ్డి

వచ్చే నెలలోగా భవన నిర్మాణాలు పూర్తి

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని 16 గ్రామ సచివాలయాలు, ఇతర భవన నిర్మాణాలను వచ్చే నెలలోగా పూర్తి చేయాలని ఎంపిడిఒ ఎం.విజయకుమార్ ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల పంచాయతీరాజ్, గృహనిర్మాణ ఎఇలతోపాటు సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, ఆరోగ్యకేంద్రాలు, ఇతర నిర్మాణాల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ఎండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ వేగవంతం చేసి, జూన్‌నాటికి పూర్తి చేయాలని కోరారు.

గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని మద్ది పంచాయతీ, తునిపాలెం గ్రామంలో గ్రామీణ గ్రంథాలయం నిర్మాణానికి ఎంపిపి కె.రాంబాబు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి రాంబాబు మాట్లాడుతూ, మండల పరిషత్ నిధులు రూ.నాలుగు లక్షలతో గ్రంథాలయ భవనాన్ని నిర్మిస్తున్నామన్నారు. యువతకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

5న ధ్యాన మందిరం వార్షికోత్సవం

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని శేరిఖండం గ్రామంలోని షిర్డీసాయి ధ్యానమందిరం 13వ వార్షికోత్సవాన్ని ఈనెల 5న శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సంగు శ్రీనివాసరావు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా ఆరోజున షిర్డీసాయికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ప్రత్యేక హారతులు నిర్వహిస్తారన్నారు. పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం నిర్వహించే అన్నసమారాధనలో పాల్గొని వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

15న పైడితల్లమ్మ సిరిమాను పండుగ

ప్రజాశక్తి-పద్మనాభం : ఈనెల 15 నుంచి కృష్ణాపురం గ్రామదేవత పైడితల్లమ్మ సిరిమాను పండగ నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు అప్పలరాజు, నారాయణరావు, అప్పలనాయుడు తదితరులు తెలిపారు. బుధవారం గ్రామంలో చాటింపు వేశారు. మద్ది పంచాయతీ తునిపాలెం గ్రామంలో సిరిమాను చెట్టు కొట్టి ఎడ్ల బండిపై ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కృష్ణాపురంతోపాటు తునిపాలెం, మద్ది, పద్మనాభం గ్రామాల యువత ప్రత్యేక నృత్యాలు, ఆటపాటలతో సందడి చేశారు.

చందనం ప్యాకెట్ల విక్రయాలు ప్రారంభం

ప్రజాశక్తి- సింహాచలం: భక్తులు ఎంతగానో ఎదురుచూస్తున్న సింహాద్రి అప్పన్న చందన ప్యాకెట్ల విక్రయాలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఏడాది పొడుగునా సింహాద్రి అప్పన్న విగ్రహంపై ఉంచి, చందనోత్సవం రోజున ఒలిచిన చందనాన్ని ప్యాకెట్లుగా తయారుచేసి ఏటా అమ్మకాలు చేపడతారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే వీటిని కొనేందుకు బుధవారం భక్తులు బారులుదీరారు. ఒక్కొక్క ప్యాకెట్ రూ.పది చొప్పున, రోజుకు వెయ్యి ప్యాకెట్లను ఇలా ఐదురోజులపాటు అమ్మకాలు చేస్తామని దేవస్థాన అధికారులు తెలిపారు.

పౌర్ణమి ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి- సింహాచలం: చందనోత్సవం అనంతరం వచ్చే పౌర్ణమి రోజున సింహాద్రి అప్పన్న దర్శనానికి గ్రామీణ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు కావలసిన ఏర్పాట్లపై అధికారులతో దేవస్థానం ఇఒ వి.త్రినాధరావు సమీక్షించారు.పౌర్ణమి రోజున వరాహ పుష్కరిణి వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా మెషిన్ ఏర్పాటుతో పాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ అందించడంతోపాటు ప్రసాద వితరణ చేపడతామన్నారు. ఆ రోజున వచ్చే సింహాద్రి అప్పన్న కోడె దూడలను జెసి, ఇతర సిబ్బంది సమక్షంలో రైతులకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎఇఒలు ఆనంద్ కుమార్, శ్రీనివాసరావు, ఇఇ రాంబాబు పాల్గొన్నారు

నూతన దంపతులకు సీఎం ఆశీర్వాదం



ఎంపీ ఎంవివి తనయుడి దంపతులను ఆశీర్వదిస్తున్న జగన్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : రుషికొండలోని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఇంటికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వెళ్లి ఎంపీ తనయుడు శరత్ చౌదరి, జ్ఞానిత దంపతులను ఆశీర్వదించారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై రాస్తారోకోలు

అనకాపల్లిలో అరెస్టులు

అనకాపల్లిలో ర్యాలీ చేస్తున్న అఖిలపక్ష నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి- విలేకర్ల బృందం

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ, పరిశ్రమను పరిరక్షించాలని కోరుతూ వామపక్ష పార్టీలు, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యాన బుధవారం అనకాపల్లి జిల్లాలోని పలు ప్రాంతాల్లో రాస్తారోకోలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లిలో రాస్తారోకో చేస్తున్న అఖిలపక్ష నాయకులను పోలీసులు అరెస్టులు చేశారు.

అనకాపల్లి : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ (నెహ్రూచౌక్)లో సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ (లిబరేషన్), కాంగ్రెస్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ, సిఐటియు, ఎఐటియుసి, ఐద్వా ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అరగంట పాటు నాలుగు రోడ్ల కూడలిని దిగ్బంధం చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి పట్టణ సిఐ డి.మోహన్‌రావు ఆధ్వర్యంలో ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు

సబ్బవరంలో...

తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తులపై విడుదల చేశారు. అరెస్టయి వారిలో రుత్తల శంకరరావు, జి.కోటేశ్వరరావు, దాకారపు శ్రీనివాసరావు (సిఐటియు), వైఎన్.భద్రం, కోన లక్ష్మణ్ (ఎఐటియుసి), డిడి.వరలక్ష్మి, జి.సుభాషిణి (ఐద్వా), ఎ.బాలకృష్ణ (కౌలు రైతు సంఘం), కోన మోహన్ (రైతు కూలి సంఘం), బాలేపల్లి వెంకటరమణ, రాజాన దొరబాబు (సిపిఐ), వివి.శ్రీనివాసరావు, అల్లు రాజు (సిపిఎం), బొడ్డు శ్రీనివాసరావు, ఐఆర్.గంగాధర్ (కాంగ్రెస్), పిఎస్ అజయ్ కుమార్ (సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ), కొణతాల హరినాథ్ బాబు (ఆప్) తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ కార్మికులు 800 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నా, ప్రజాభిప్రాయాన్ని లెక్కచేయకుండా బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై రాష్ట్రంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు ప్రశ్నించకపోగా, కేంద్ర బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. 32 మంది ప్రజల బలిదానంతో

అనకాపల్లిలో ఆందోళనకారులను అరెస్టు చేస్తున్న పోలీసులు

సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటుపరం కానివ్వమని స్పష్టం చేశారు.

పరవాడ : సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో పరవాడ సినిమా హాల్ జంక్షన్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు వివి.రమణ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఆకాశ మార్గంలో ముఖ్యమంత్రి వెళ్లితే రోడ్డుపై నిరసనలు జరగకుండా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్‌కు కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం లేక, పోరాటం చేసే వారిపై నిర్బంధం ప్రయోగిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొప్పాక దేముడు. సిఐటియు నాయకులు జి శ్రీను, పి అప్పారావు, కె. నాయుడు, బి నూకరాజు, కె. దుర్గమ్మ, పి అప్పారావు పాల్గొన్నారు.

సబ్బవరం : స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో దుర్గమాంబ ముఠా కళాసీలు మండల కేంద్రంలో నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి, నాయకులు నూకరాజు, రమణ, బంగారు నాయుడు, రాంబాబు పాల్గొన్నారు.

రాంబిల్లి : మండల కేంద్రం రాంబిల్లిలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యాన రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జి.దేముడునాయుడు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌కు సొంత

పరవాడలో రాస్తారోకో చేస్తున్న సిపిఎం, సిఐటియు నాయకులు

గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిహెచ్.పవన్ కుమార్, కె.నూకరత్నం, రాము, సిఐటియు నాయకులు అప్పలరాజు, సత్తెయ్య, బంగారాజు, ఎన్.నారాయణరావు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : సిపిఎం మండల కన్వీనర్ ఆర్.రాము ఆధ్వర్యంలో అచ్యుతాపురం జంక్షన్‌లో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణకు వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు ఉద్యమంలోకి కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దమ్ము చంటి, పోలవరం అప్పారావు, ఒడిసెల శ్యామ్, దమ్ము శ్రీను, ఈగల తాతారావు, వెంకట్, పాము రవి పాల్గొన్నారు.

కె.కోటపాడు : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని ఎ.కోడూరు గ్రామంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయన బాబు మాట్లాడుతూ రూ.3లక్షల కోట్లు విలువైన స్టీల్‌ప్లాంట్‌ను కేవలం 30 వేల కోట్లకు ప్రైవేటువారికి కట్టబెట్టాలని చూడటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి వనము సూర్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి గొర్రె దేవుడు బాబు పాల్గొన్నారు.

ఎ.కోడూరులో...

నర్సీపట్నంటౌన్ : స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలని స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట వామపక్ష నేతలు రాస్తారోకో నిర్వహించారు. సిపిఐ, సిపిఎం జిల్లా నాయకులు మాకిరెడ్డి రామునాయుడు, డి.సత్తిబాబు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్తులను అమ్మడమే లక్ష్యంగా బిజెపి పెట్టుకుందన్నారు. ఇటువంటి పరిశ్రమలను దేశవ్యాప్తంగా పెట్టి నిరుద్యోగులను కాపాడవలసింది పోయి ప్రైవేటు వ్యక్తులకు అమ్మడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు జి.గురుబాబు, కె.ప్రసన్న, శివలంక కొండలరావు, మేకా సత్యనారాయణ, నల్లబెల్లి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

రాంబిల్లిలో...

అచ్యుతాపురంలో...

నర్సీపట్నం ఆర్‌డిఒ ఆఫీసు వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

డిఎస్‌పికి ప్రజా సంఘాల నాయకుల అభినందనలు

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సుబ్బరాజును బుధవారం డిఎస్‌పి కార్యాలయంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు కలిసి పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక ప్రతినిధులు బొట్ట చిన్ని యాదవ్, ఆళ్ల ప్రవీణ్ కుమార్, బండి అప్పారావు వాసుపల్లి తాతయ్యలు, బొబ్బిలి గోవిందరాజు, బొడ్డు సోమరాజు మాట్లాడుతూ చట్ట పరిధిలో ధనిక పేద తారతమ్యం లేకుండా విధినిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజా సంఘాల తరపున సహకరిస్తామని చెప్పారు.

డిఎస్‌పి సుబ్బరాజును అభినందిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

మృతురాలి భర్తకు నేత్ర దాన ధ్రువపత్రం అందజేస్తున్న దృశ్యం

నేత్ర దానం

ప్రజాశక్తి-చోడవరం

చోడవరం పట్టణానికి చెందిన చెందిన తుమ్మల పద్మ కుమారి (53) మరణించడంతో ఆమె రెండు కళ్లను కుటుంబ సభ్యులు బుధవారం ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి దానం చేశారు. చోడవరం పట్టణంలో దుర్గావిలాస్ భోజన హొటల్ యజమాని తుమ్మల కృష్ణారావు (బుజ్జి) భార్య పద్మ కుమారి ఆకస్మికంగా మరణించారు. ఆమె నేత్రాలను దానం చేయాలని భర్త కృష్ణారావు, కొడుకు రాము నిర్ణయించారు. ఈ మేరకు ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి సమాచారం ఇచ్చారు. నేత్ర వైద్యురాలు కాత్యాయని బృందం వచ్చి నేత్రాలను సేకరించారు. అనంతరం పద్మకుమారి అంత్యక్రియలు నిర్వహించారు.

ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్‌గా సామ్రాట్ కుమార్

ప్రజాశక్తి- సబ్బవరం

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) అనకాపల్లి జిల్లా కన్వీనర్‌గా గొటివాడ సామ్రాట్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పాయకరావుపేటలో ఎంఆర్‌పిఎస్ ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జి ముమ్మిడివరపు చినసుబ్బారావు సమక్షంలో జరిగిన సమావేశంలో ఈ నియామకం జరిగినట్లు వెల్లడించారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు, ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి సుబ్బారావుకు, మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా సమన్వయకర్త కడితి సాధురావుకు ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో ఎంఆర్‌పిఎస్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

కడపాలెంలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-అచ్యుతాపురం

మండలంలోనిపూడిమడక శివారు కడపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు, ఆయన కుమారుడు యు.సుకుమార్ వర్మ చేపట్టారు. గడపగడపకు తిరిగి మత్స్యకారులను కలిసి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన సబ్సిడీ పథకాలను ఎంత మొత్తంలో లబ్ధిదారులకు అందాయో ఆయన చదివి వినిపించారు. పక్కా ఇళ్లు లేకపోతే మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేపల సుహాసిని, జెడ్పీటిసి సభ్యులు, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాలుగు మండలాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే కన్నబాబు రాజు

భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని బుధవారం ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు, ఆయన కుమారుడు, డిసిసిబి మాజీ చైర్మన్ యు.సుకుమార్ వర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సాలువతో సత్కరించారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

విలేకర్లను సత్కరిస్తున్న ఎంపిపి తదితరులు

పత్రికా స్వేచ్ఛ మానవ వికాసానికి దోహదం

ప్రజాశక్తి- దేవరాపల్లి

పత్రికా స్వేచ్ఛ విశ్వ మానవ వికాసానికి ఎంతో దోహదపడుతుందని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ అన్నారు. బుధవారం స్థానిక ద్రోణంరాజు ఆడిటోరియంలో ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరాపల్లి మండల పత్రిక విలేకరులు పక్కుర్తి గణేష్ (సాక్షి), బొడ్డు వెంకట శివప్రసాద్ (ఆంధ్రప్రభ), పచ్చిపులుసు గున్నయ్య శెట్టి (ప్రజాశక్తి నానాజీ) కాటపల్లి అప్పారావు (ఆంధ్రపత్రిక) పట్నాల నాగభూషణం (దివ్యదర్శిని)ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజేశ్వరి మాట్లాడుతూ భావ ప్రకటన స్వేచ్ఛల్లో పత్రికా స్వేచ్ఛ ముఖ్య భాగమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్బవరపు మాలిబాబు, దీవి శంకర్, కొల్లి ఈశ్వరరావు, వెత్స రమేష్, పరవాడ రవి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి సూరిబాబు

సిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ఠ

ప్రజాశక్తి-అనకాపల్లి

మండలంలోని బవులవాడ పంచాయతీ పరిధి రావు గోపాలరావు కాలనీలో శ్రీసిద్ధి వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబుకు ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికింది. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మజ్జి వెంకట అప్పారావు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లోకోస్ యాప్‌పై శిక్షణ

ప్రజాశక్తి-దేవరాపల్లి

లోకోస్ యాప్ ద్వారా పొదుపు సంఘాల పూర్తి సమాచారం పొందుపర్చాలని డిఆర్‌డిఎ అనకాపల్లి శిక్షణ కోఆర్డినేటర్ బి.చంద్రకళ, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి ఆదేశించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం మండలంలోని వివోఏలు, సీసీలకు లోకోస్ యాప్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రమంతటా బుక్ కీపింగ్ ద్వారా సభ్యులు, సంఘాలు, గ్రామ సంఘాల లావాదేవీలు నమోదు చేసేవారని, ఇకపై జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రమంతటా ఒకే విధమైన పద్ధతి ద్వారా సమాచారం, ఆర్థికపరమైన లావాదేవీలు, సభ్యుల జీవనోపాదులు స్థితిగతుల వివరాలు సమాచారం పొందుపరచడం జరుగుతుందని తెలిపారు. వివోఏలు, సీసీలు ఈ పద్ధతిలో పూర్తి సమాచారం సేకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఎస్ ప్రభాకర్, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ సుబ్బలక్ష్మి

రెండు పరిశ్రమల బస్సులు ఢీకొని

15 మంది మహిళా కార్మికులకు గాయాలు

ప్రాణాలకు రక్షణ కల్పించాలని సిఐటియు డిమాండ్

గాయపడిన మహిళా కార్మికులు

ప్రజాశక్తి అచ్యుతాపురం

బ్రాండిక్స్ కంపెనీ బస్సు, లారస్ కంపెనీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో 15 మంది మహిళా కార్మికులకు గాయాలయ్యాయి. బ్రాండిక్స్ పరిశ్రమలో పని చేసే మహిళా కార్మికులు మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో విధులు ముగించుకొని తిరిగి కంపెనీ బస్సులో వారి ఊళ్లకు వెళ్తుండగా, కుమారపురం సమీపంలో ఎదురుగా ఉన్న లారస్ పరిశ్రమకు చెందిన బస్సును ఢీ కొట్టింది. ఆ సమయంలో బ్రాండిక్స్ బస్సులో ప్రయాణం చేస్తున్న 15 మంది మహిళా కార్మికులకు గాయాలయ్యాయి. వారిని వైద్యం నిమిత్తం అనకాపల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి : సిఐటియు

పరిశ్రమలో పనిచేస్తూ వాహనాలలో రాకపోకలు సాగించే కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడిన కార్మికులను బుధవారం రాము పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ప్రయాణం చేస్తున్న బస్సులు ప్రమాదాలకు గురి కాకుండా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని కోరారు. యాజమాన్యం సరైన చర్యలు తీసుకోకపోవడం వలనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడిన మహిళా కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. వైద్య సేవలు పొందినంత కాలం వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని కోరారు.

రెవెన్యూ ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఈ-ఆఫీసులోనే జరగాలి

కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి

ప్రజాశక్తి-అనకాపల్లి

రెవెన్యూ శాఖలోని ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఈ-ఆఫీసులోనే జరగాలని కలెక్టర్ రవి పఠాన్ శెట్టి ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన రెవెన్యూ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రీ సర్వే, స్పందన, ధ్రువపత్రాల జారీ, 22ఎ వంటి పనులు మరింత వేగవంతం కావాలన్నారు. స్పందన అర్జీల పరిష్కారంలో మరింత వేగవంతంగా జరిగేందుకు ప్రతి శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆర్డీవో నుంచి ఎల్‌డిసి వరకు అందరూ ఈ-ఆఫీసునే అనుసరించాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి మాట్లాడుతూ సర్వే రాళ్ళు మొదటి దశ పూర్తి చేసినందుకు అధికారులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రెండవ దశ పూర్తి చేయాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డిఆర్‌ఓ వెంకటరమణ, జిల్లా సర్వే అధికారి, మండల సర్వే అధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

ప్రజాశక్తి-అనకాపల్లి

మత్స్యకారులకు ఎమ్మెల్యే కన్నబాబు రాజు అన్యాయం చేస్తే సహించేది లేదని పూడిమడక మాజీ సర్పంచ్ మెరుగు బాపునాయుడు అన్నారు. పూడిమడకలో తెలుగుదేశం పార్టీకి చెందిన మత్స్యకారులకు అందవలసిన ప్యాకేజీలపై వైసిపి ఎమ్మెల్యే కన్నబాబురాజు, ఆయన అనుచరులు దుష్ప్రచారాలు చేస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని బుధవారం బాపు నాయుడు ఆధ్వర్యంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, ఎలమంచిలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాపునాయుడు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రతి మత్స్యకార లబ్ధిదారుని ఖాతాల్లో నేరుగా ఏపీఐఐసీ పైప్లైన్ ప్యాకేజీ సొమ్ము అందజేసే వారని తెలిపారు. ఈ ప్యాకేజీ నుంచి తప్పించుకోవడానికి ఎమ్మెల్యే కన్నబాబు రాజు, ఆయన అనుచరులు తెలుగుదేశం పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని, దీనిని నిరూపిస్తే తాము దేనికైనా సిద్ధమని, లేకుంటే వైసిపి నాయకులు తమ పదవులకు రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో మత్స్యకారులకు ఏ ప్రయోజనం లేదని తెలిపారు.

వినతిపత్రం ఇస్తున్న మాజీ సర్పంచ్, మత్స్యకార నాయకులు

15లోగా ఇకెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి- అనకాపల్లి

పీఎం కిసాన్ పథకం 14వ విడత వ్యవసాయ పెట్టుబడుల ఆర్థిక సహాయం ఈ నెలలో ప్రభుత్వం విడుదల చేయనుందని, ఈ నేపథ్యంలో రైతులు ఈనెల 15లోగా ఈకేవైసీ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకానికి అర్హత గల రైతులు తమ సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ లేదా రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి ఓటిపి ద్వారా లేక బయోమెట్రిక్ ద్వారా ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు.

అవగాహన కల్పిస్తున్న పూజ

పోషకాహారంపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

మండలంలోని హరిపాలెం రామాలయంలో బుధవారం విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంపూర్ణ ఆరోగ్యానికి పోషకాహారం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ న్యూట్రిషన్ నిపుణురాలు పూజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోషక విలువలతో కూడిన ఆహారం తినాలన్నారు. మార్కెట్లో తక్కువ ధరలకు మంచి పోషకాలు ఉండే ఆహారం లభిస్తున్నాయని తెలిపారు. ప్రజలు వాటిని విస్మరించి అనారోగ్యాన్ని కొని తెచ్చే రసాయనిక పదార్థాలతో కూడిన తిండి తింటున్నారని చెప్పారు. అవగాహన లోపంతో ఆరోగ్యాన్ని పొందలేకపోతున్నారన్నారు. ఈ సందర్భంగా ఎంఎన్‌సీ విద్యార్థులు పోషకాహారంపై మాటలు, పాటలు, ఆటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో టాటా ట్రస్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ సాయి చరణ్, బ్లాక్ కో-ఆర్డినేటర్ హారిక, పోషణ సఖి సంతోషి, అంగన్వాడీ టీచర్, ఎంపీటీసీ పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయ కార్యదర్శిగా బొలిశెట్టి

ప్రజాశక్తి-అనకాపల్లి

టిడిపి పార్లమెంటరీ పార్టీ కార్యాలయ ప్రధాన కార్యదర్శిగా పార్టీ సీనియర్ నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావును నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీనివాసరావు పార్టీ ప్రారంభం నుంచి అంకితభావంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్‌గా ప్రజా సమస్యలపై మంచి అవగాహన కలిగిన వ్యక్తి అని తెలిపారు. టిడిపి పట్టణ అధ్యక్షులుగా, జిల్లా ప్రచార కార్యదర్శిగా, పార్టీ పరిశీలకులుగా, వివిధ నియోజకవర్గాలకు పరిశీలకులుగా పనిచేశారన్నారు. పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసిన శ్రీనివాసరావును పార్లమెంటరీ కార్యాలయ కార్యదర్శిగా నియమించి ఆయన సేవలను పార్టీ అభివృద్ధికి వినియోగిస్తామని తెలిపారు.

నేడు కె.కోటపాడు మండల పరిషత్తు సమావేశం

ప్రజాశక్తి- కె.కోటపాడు : కె.కోటపాడు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిపి రెడ్డి కాంగ్రెస్ శశిదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఆయా శాఖల మండల అధికారులు హాజరు కావాలని కోరారు.

ఎఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి

అఖిలభారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) 64వ ఆవిర్భావ దినోత్సవం బుధవారం మండలంలోని అచ్యుయ్యపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపు రాజు మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు ఎఐవైఎఫ్ ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించేందుకు ఉద్యమం చేపట్టిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేటి యువతకు ఉపాధి కల్పించకుండా మోసగిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వియ్యపు గణేష్, బొట్ట తులసి, శీరా శ్యామ్, వియ్యపు లక్ష్మణరావు, గంగు నాయుడు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని బైకిస్టుకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- దేవరాపల్లి

మండలంలో కాశీపురం నూకాలమ్మ గుడి సమీపంలో బుధవారం సాయంత్రం ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో శ్రీకృష్ణాపురానికి చెందిన లండ భాస్కరరావు (28) యువకుడికి కుడి కాలు, కుడి చేయి విరిగిపోయాయి. స్థానికులు గుర్తించి వెంటనే 108 వాహనానికి సమాచారం అందించారు. క్షతగాత్రుడిని 108 వాహనంలో హాస్పిటల్‌కు తరలించారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంపై..

అధికారులపై సభ్యుల ఆగ్రహం

ప్రజాశక్తి-కోటవురట్ల:మండల సమావేశం మందిరంలో బుధవారం ఎంపిపీ అప్పలనాయుడు ఆధ్వర్యంలో జెడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులు పలు సమస్యల పట్ల ప్రశ్నలు వర్షం కురిపించారు. ప్రధానంగా మినీ గోకులం పలు గ్రామాల్లో స్వాహా చేయడం పట్ల బి కే పల్లి ఎంపీటీసీ సభ్యులు పశుసంవర్ధక శాఖ అధికారులను నిలదీశారు. సాయి బాలాజీ ఏజెన్సీకి మినీ గోకులం సొమ్ము బదలాయింపు పై అధికారుల నిర్లక్ష్యం సభ దృష్టికి తీసుకువెళ్లారు. కాపులకు బీసీ సర్టిఫికెట్ అందక పోవడాన్ని ప్రశ్నించారు. నక్కపల్లి, రాయవరం, మాకవరపాలెం, నర్సీపట్నం, గొలుగొండ సహా పలు మండలాల్లో అందుతున్న సర్టిఫికెట్లు ఇక్కడ ఎందుకు ఇవ్వక లేదని నిలదీశారు. కోటవురట్ల ఎంపీటీసీ సభ్యులు సూర్యారావు మాట్లాడుతూ, ప్రజలు తాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే నీటి సరఫరా అధికారి సభకు రాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడవటిపూడి సర్పంచ్ అప్పారావు

మండల సమావేశంలో నిలదీత

మాట్లాడుతూ, కోదండరామపురం రోడ్డు అధ్వానంగా ఉందని అసంపూర్తిగా పనులు చేసి వదిలేయడంతో గిరిజన ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధాన రహదారి పనులు కూడా చేపట్టకపోవడంపై చర్చించారు. అనంతరం సభాధ్యక్షులు జెడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి మాట్లాడుతూ, మండలంలో అధికారుల నిర్లక్ష్యంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. పలు ప్రాంతాలలో ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉంటున్నా అధికారులు పట్టించుకోలేదని, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సత్యవతి ఇచ్చిన నిధులపై అధికారులకు తెలియకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు, గ్రామ రెవెన్యూ అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని, రానున్న విద్యాసంవత్సరానికి అవసరమైన సర్టిఫికెట్లు సకాలంలో అందజేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి ఇసుక, మట్టి గ్రావిల్ అక్రమ రవాణా కాకుండా అధికారులు నిరంతరం

సమావేశంలో నిలదీస్తున్న సభ్యులను

పర్యవేక్షించాలన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ అవార్డు అందుకున్న పీ.కొత్తపల్లి సర్పంచ్ యడగల బెన్నమ్మను సభలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ఎంపీడీవో చంద్రశేఖర్, డిప్యూటీ తహసిల్దార్ సోమశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

జాబ్ కార్డుదారులకు పనులు కల్పించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలో జాబ్ కార్డు ఉన్న వారందరికీ ఉపాధి పని కల్పించాలని ఎంపీడీవో సీతారామరాజు సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన

మాట్లాడుతున్న ఎంపిడిఒ

మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వారందరికీ జాబ్ కార్డులు ఇచ్చి ఉపాధి పని కల్పించాలన్నారు. ప్రతిరోజు కనీసం 10 వేల మందికి ఉపాధి పని కల్పించాలనే లక్ష్యం చేరుకోవాలన్నారు. మండలంలో ఉద్దండపురం, గొడిచెర్ల, కాగిత, దేవవరం గ్రామాల్లో చెరువులు సుందరీకరణకు ఎంపిక చేయడం జరిగిందని, ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధి పనులపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రీనివాసరావు, ఏపీఓ ఈశ్వరరావు, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్స్, వీఆర్పీలు పాల్గొన్నారు .

మండలంలోని దోసలపాడు గ్రామంలో ఉపాధి హామీ పనులను బుధవారం ఎంపీడీవో సీతారామరాజు పరిశీలించారు. ఉపాధి కూలీలతో మాట్లాడారు.

8 నుంచి వేసవి విజ్ఞాన శిబిరం

గ్రంధాలయాధికారి రాజుబాబు

ప్రజాశక్తి-గొలుగొండ:వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గొలుగొండ గ్రంధాలయాధికారి రాజుబాబు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, మే 8 నుంచి జూన్ 11వ తేదీ వరకు జరిగే ఈ వేసవి శిబిరంలో కథలు వినుట, పుస్తక

పఠనం, పుస్తక సమీక్షలు, పెద్దల నుంచి విన్న అముద్రిత కథలు చెప్పడం, చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్, థియేటర్ ఆర్ట్ వంటి సృజనాత్మక కార్యక్రమాలు ప్రతీ రోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు.

నిలిచిపోయిన లారీలు

భారీ వాహనాలు నిలిపివేత

ప్రజాశక్తి -నక్కపల్లి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నం రాకతో ట్రాఫిక్ ఆంక్షల పేరిట పోలీసులు లారీలను నిలిపివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బుధవారం సీఎం జగన్మోహన్ రెడ్డి భోగాపురం ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేసేందుకు రావడంతో మండలంలోని కాగిత టోల్ గేట్ వద్ద లారీలను, భారీ వాహనాలను ట్రాఫిక్ ఆంక్షలు పేరిట పోలీసులు నిలుపుదల చేశారు. రెండు గంటల పాటు వాహనాలు నిలిపివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -ఎస్.రాయవరం:మండలంలో ధర్మవరం అగ్రహారం జాతీయ రహదారి జంక్షన్‌లో బుధవారం ఆ గ్రామ యువకులు ఏర్పాటు చేసిన చలివేంద్రంను గ్రామ సర్పంచ్ కలిగట్ల రత్నం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ

ప్రారంభిస్తున సర్పంచ్

ఉపసర్పంచ్ కలిగట్ల మాణిక్యం, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, బంగారు మాణిక్యం, బండి వరహాలరావు, గణేష్, హనుమంతురావు, ప్రసాద్ పాల్గొన్నారు.

వర్షంతో రహదారులు జలమయం

విజయరామరాజుపేటలో ప్రవహిస్తున్న నీరు

ప్రజాశక్తి -వడ్డాది:బుచ్చయ్యపేట మండలంలోని పలు గ్రామాల్లో వర్షం కురిసింది. దీంతో, విజయరామరాజుపేట ప్రధాన రహదారి జలమయం అయ్యింది. విజయరామరాజుపేట మీదుగా అనకాపల్లి, విశాఖ, నర్సీపట్నం, మాడుగుల తదితర ప్రాంతాలకు ప్రయాణీకులు, వాహనదారులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఈ వర్షానికి రోడ్డు గోతుల్లో నీరు చేరడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. ఈ రహదారి గోతులు పూడ్చాలని వాహనదారులు, ప్రయాణీకులు కోరుతున్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం భారీగా వర్షం కురిసింది. రబీ సాగులో భాగంగా పడ్డాది, చిన్నప్పన్నపాలెం, పోలేపల్లి తదితర గ్రామాల్లో రైతులు వేసిన వరి పంటను కోతలు కోసి పొలాల్లో విడిచిపెట్టారు. వందల ఎకరాల్లో పండి కోతలకు సిద్ధంగా ఉంది. ఈ సమయంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వరి పంటకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

కశింకోట : కశింకోట మండలంలో బుధవారం వర్షం కురుసింది. వాతావరణం మార్పు వల్ల రెండు రోజులుగా భారీ వర్షం, చిరు జల్లులు కురుస్తుండగా, బుధవారం కూడా వర్షం పడింది. వర్షం వల్ల పలు చోట్ల నీరు చేరింది. ఈ వర్షం వల్ల మామిడి పంటకు నష్టం వాటిల్లుతుందని పలువురు రైతులు తెలిపారు.

కోటవురట్ల:మండల వ్యాప్తంగా బుధవారం ఎడతెరిపి లేని భారీ వర్షం కురియడం తో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. వెంకటాపురం, కొడవటిపూడి వద్ద రోడ్లు చెరువులను తలపించాయి. మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మండల పరిషత్ కార్యాలయం సహా పలు ప్రాంతాల్లో ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

గొలుగొండ:

మండలంలో పలు గ్రామాల్లో కురిసిన వర్షానికి డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో వర్షపు నీరంతా రోడ్లపై చేరి చెరువులను తలపించాయి. ఏఎల్ పురం బస్టాండ్‌లో వర్షపు నీరు నిలవడంతో బురదమయంగా మారింది.

గొలుగొండ బస్టాండ్‌లో వర్షపు నీరు

శంకుస్థాపన చేస్తున్న రాజారావు, నాయకులు

మాజీ సర్పంచ్ రాజారావు ఔదార్యం

రూ.5 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -కొత్తకోట:కొత్తకోట ప్రకాష్ నగర్ సమీపంలో శ్మశాన వాటికలో అభివద్ధి పనులకు మాజీ సర్పంచ్ బేతా రాజారావు, అప్పలరాజు దంపతుల ఆర్థిక సాయంతో చేపట్టిన పనులకు బుధవారం భూమి చేశారు. స్థానిక శ్మశాన వాటిక గత కొన్నేళ్లుగా వసతుల లేమితో ఉంది. స్థానిక వరహానది సమీపంలో శ్మశాన వాటికను కొత్తకోట గాంధీనగర్, ప్రకాష్ నగర్ వాసులు ఉపయోగిస్తున్నారు. శ్మశాన వాటికకు రాకపోకలు సాగించేందుకు రహదారి సౌకర్యంతో పాటు మృతదేహాలను ఖననం చేసేందుకు సౌకర్యం లేదు. దీంతో గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నారు. దీనిపై స్పందించిన మాజీ సర్పంచ్ బేతా రాజారావు దంపతులు సుమారు 5 లక్షల సొంత నిధులతో వరాహ నది వైపున సుమారు 60 మీటర్ల మేర రక్షణ గోడ నిర్మాణం తో పాటు ర్యాంపు, బోర్ వెల్ ఏర్పాటు కు చర్యలు చేపట్టారు. ఈ మేరకు బుధవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, ఉపసర్పంచ్ పందల దేవ, ఎంపీటీసీ సభ్యులు పూడి దేవా, కుంచా లక్ష్మీ శంకర్, మాజీ ఉప సర్పంచ్ కె.గున్నాజీ, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి ఆదిమూర్తి, శీలం శంకరరావు, వార్డు సభ్యులు జి. దొరబాబు, వైసిపి బీసీ విభాగం అధ్యక్షులు బేతా పాండురంగారావు, భీమరాతి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అటకెక్కిన ధర్మశ్రీ హామీ

-ఇళ్లల్లోకి మురుగునీరు!
-అవస్థలు పడుతున్న మేజర్ పంచాయతీ వాసులు

ప్రజాశక్తి-కొత్తకోట : రావికమతం మండలం మేజర్ పంచాయితీ కొత్తకోటలో మురుగు నీరు ఇళ్లల్లోకి చేరడంతో స్థానికులు ఆవేదన చెందుతున్నారు. గత కొంతకాలంగా కాలువలు శుభ్రం చేయక పోవడంతో, కాలువలు పూడిక పోయి, మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. సోమవారం కురిసిన చిన్న పాటి వర్షానికి స్థానిక వెల్లంకి వీధిలో పలు ఇళ్లలో మురుగు నీరు చేరింది. పంచాయితీ పాలకుల నిర్లక్ష్యంతోపాటు ఇంటింటికి తాగు నీటి పథకం పైపు లైన్ కోసం కాలువలు, సిసి రోడ్లను సైతం తవ్వి వదిలేయడం వల్ల ఎక్కడిక్కడే కాలువలు పూడుకుపోయి, మురుగు నీరు సమీప ఇళ్లలోకి చేరుతోందని అంటున్నారు. ఇటీవల. గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ధర్మశ్రీకి

మురుగునీటిని తుడుస్తున్న మహిళ

సమస్యను విన్నవించగా, స్పందించిన ఎమ్మెల్యే పారిశుధ్య నిర్వహణ పై అధికారులను మం దలించారు. అంతేకాక గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, కాలువల పునర్నిర్మాణం వంటి పనులు ఏప్రిల్ 20 నుంచి రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, ప్రతిరోజూ తాను వచ్చి పనులను పరిశీలిస్తానని ఎమ్మెల్యే ధర్మశ్రీ ప్రకటించారు. నేటికి 12 రోజులు గడుస్తున్నా, ఎమ్మెల్యే ధర్మశ్రీ ఇచ్చిన హామీ ఒక్కరోజైనా అమలు చేయలేదు. ఎమ్మెల్యే వచ్చి పరిశీలించిన పాపాన పోలేదు. అంతేకాక రూ. కోటి 10 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించినా, అటువంటి పనులేవీ జరగడం లేదు. ఇప్పటికైనా పంచాయతీ పాలకులు స్పందించి, మురుగు కాలవలలో పూడిక తీత పనులు తక్షణమే చేపట్టాలని, ఇళ్లల్లోకి దుర్గంధభరిత మురుగునీరు చొరబడకుండా చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు.

ఇంటి వద్ద పేరుకు పోయిన మురుగనీరు

తాగునీటి పథకాన్ని పరిశీలిస్తున్న తహాశీల్దార్

రక్షిత తాగునీటి పథకం పరిశీలన

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-కొత్తకోట:పొంచి ఉన్న ప్రమాదం 'కథనంతో ప్రజాశక్తి లో బుధవారం వచ్చిన వార్తకు రావికమతం తహసిల్దార్ మహేశ్వరరావు స్పందించారు. ఈ మేరకు ఆయన స్థానిక విఆర్ వో తదితర గ్రామ స్థాయి అధికారులతో కలిసి ధర్మవరం గ్రామ సమీపంలో రక్షిత పథకం (ట్యాంక్) పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భం గా తహసిల్దార్ మహేశ్వరరావు మాట్లాడు తూ, ట్యాంకు పరిసర ప్రాంతాల్లో ఇసుక అక్రమ తరలింపు నిషేధమన్నారు. మేజర్ పంచాయితీ కొత్తకోటలో తాగునీటి అవసరాలకు నిర్మించిన పథకం ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇసుక తరలింపు దారులపై కేసులు నమోదు చేసి ఆక్రమణ ను నివారిస్తామన్నారు. ట్యాంక్ చుట్టూ రక్షణ ప్రహరీ గోడ నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని కోరుతూ ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు లేఖ రాయనున్నట్లు తహసిల్దార్ పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణా దారులపై చర్యలు చేపట్టేందుకు వీఆర్వో, పోలీస్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణానికి కాకుండా ఇతర అవసరాలకు ఇసుక అక్రమ రవాణా చేయడం నిషేధం అన్నారు.

రికార్డులు తనిఖీ చేస్తున్న డిఎం అండ్ హెచ్ఒ

పిహెచ్‌సిని సందర్శించిన డిఎంఅండ్‌హెచ్ఒ

ప్రజాశక్తి-గొలుగొండ:స్థానిక పిహెచ్‌సిని బుధవారం డిఎంఅండ్‌హెచ్ఒ హేమంత్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పిహెచ్‌సినిలో చేపట్టిన నాడు నేడు పనులను పరిశీలించారు. అనంతరం రికార్డులు తనిఖీ చేసి మందులు స్టాకును పరిశీలించారు. పిహెచ్‌సి పరిధిలో ఉన్న సబ్ సెంటర్లలో వైద్య సేవలు అందిస్తున్న తీరును సమీక్షించారు. పిహెచ్‌సి ఆధ్వర్యంలో ప్రతి నెల 9వ తేదీన చేపట్టే గర్భిణీలకు ప్రత్యేక వైద్య పరీక్షలపై వైద్యాధికారుల నుండి వివరాలు సేకరించారు. రక్తహీనత కలిగిన వారికి అందించే వైద్య సేవలపై ఆరా తీశారు. గ్రామాల్లో కిషోర్ బాలికలకు, గర్భిణీ, బాలింతలకు ఆరోగ్య విద్యపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శ్యామ్‌కుమార్, అశ్విని శైలజా పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-పాయకరావుపేట::పట్టణంలోని అంబేద్కర్ పార్కులో ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఎంఎస్పీ అనకాపల్లి జిల్లా కన్వీనర్ ఎలుసూరి ఘాటీలు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల ఇఛార్జి ముమ్మిడివరపు చిన సుబ్బారావు మాదిగ ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఎమ్మార్పీఎస్ అనకాపల్లి జిల్లా కన్వీనర్‌గా గొటివాడ సామ్రాట్ మాదిగ, పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ గా గంపల రాంబాబు, మండల కన్వీనర్ గా తుమ్మలపల్లి సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో విశాఖపట్నం ఉమ్మడి జిల్లా ఎంఎస్పీ సమన్వయ కర్త కడితి సాధూరావు మాదిగ, ఎంఎస్పీ అనకాపల్లి నియోజకవర్గ కన్వీనర్ కొల్లి చిన అప్పారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

రాస్తారోకోల దృశ్యమాలిక

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వరంగంలో కొనసాగించాలని రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు బుధవారం విశాఖలో రాస్తారోకో నిర్వహించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు కూర్మన్నపాలెం కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినదించారు. పోలీసులు అరెస్టు చేసి స్టీల్‌ప్లాంట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పాత గాజువాక, మద్దిలపాలెం కూడళ్లలో వామపక్షాలతోపాటు టిడిపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు.

కూర్మన్నపాలెంలో రోడ్డుపై బైఠాయించిన స్టీల్‌ప్లాంట్ కార్మిక నాయకులు

పెదగంట్యాడ ఆందోళనలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగిరెడ్డి, నాయకులు

మణి, లక్ష్మిలను అరెస్టు చేస్తున్న పోలీసులు

అప్పలరాజును అరెస్టు చేస్తున్న పోలీసులు

ఆర్‌కెఎస్‌వి కుమార్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు

కృష్ణారావును అరెస్టు చేస్తున్న పోలీసులు

గాజువాకలో ఎం.రాంబాబును అరెస్టు చేస్తున్న పోలీసులు

నాడు-నేడు పనుల్లో నాణ్యత పాటించాలి

-వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి- జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలో జరుగుతున్న నాడు నేడు పనుల్లో నాణ్యత ప్రమాణాలు విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి ఆదేశించారు. బుధవారం మండలంలో పలు గ్రామాల్లో వర్షాన్ని లెక్క చేయకుండా ఆయన పర్యటించారు. ముందుగా కృష్ణదేవిపేట గ్రామంలో ఉపాధి పనులను పరిశీలించారు. పనుల వద్ద మస్తర్లు వేసే విధానాన్ని, చేసిన పనులకు కొలతలు వేసే విధానాన్ని కూలీల ద్వారా ఆరా తీశారు. వేతనాలు చెల్లింపుల విషయంపై కూడా ఆయన కూలీలతో మాట్లాడారు. గ్రామాల్లో జాబ్ కార్డులు వున్న ప్రతి ఒక్కరూ పనులకు హాజరు కావాలని ఆయన సూచించారు. అనంతరం కొంగసింగి గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఆయన సందర్శించారు. బుధవారం గ్రామంలో జరిగిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంపై వైద్య బృందాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విలేజ్ క్లినిక్ ద్వారా అందుతున్న వైద్య సేవలపై అధికారులుతోను, ప్రజలతోను మాట్లాడారు. గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు, అంగన్వాడీ చిన్నారులు, రక్తహీనత ఉన్న వారి సమస్యలపై డిఎంహెచ్ఒ హేమంత్, వైద్యాధికారిని గాయత్రితో చర్చించారు. అనంతరం ఏఎల్‌పురంలో నిర్మాణ దశలో ఉన్న నాడు నేడు పనులను పరిశీలించారు. ఎంపిపి పాఠశాలలో 22 లక్షలతో ప్రారంభమైన పనుల్లో భాగంగా వాటర్ ట్యాంకు మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నాడు నేడు పనులకు సంబంధించి రికార్డులను అడిగిన వెంటనే చూపించక పోవడంపై స్థానిక ప్రధానోపాధ్యాయులు, నాడు నేడు పనుల జెఇ సత్యనారాయణలపై అసహనం వ్యక్తం చేశారు. హైస్కూల్లో నిర్మాణ దశలో ఉన్న నాడు నేడు పనులను కూడా పరిశీలించారు. అనంతరం కృష్ణదేవిపేట పిహెచ్‌సిని సందర్శించారు. పీహెచ్సీలో మందుల స్టాక్‌ను పరిశీలించి సిబ్బంది పనితీరును సమీక్షించారు. పిహెచ్‌సికి గతంలో ఉన్న అంబులెన్స్ లేదని దీనివలన అత్యవసరమైన కేసులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వైద్యాధికారి హరిప్రవీణ్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఉన్నతాధికారులతో మాట్లాడి అంబులెన్స్ వాహనాన్ని పిహెచ్‌సికి ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కొయ్యూరు, గొలుగొండ మండలాలకు చెందిన ప్రజలకు సేవలందిస్తున్న కృష్ణదేవిపేట పిహెచ్‌సికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిఎంఅండ్ హెచ్ఓ హేమంత్ కుమార్‌ను ఆయన ఆదేశించారు. కొంగసింగిలో నిర్మాణం పూర్తయిన సచివాలయ భవనాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం గొలుగొండలో పి హెచ్‌సిని ఆయన సందర్శించి నాడు నేడు పనులను పరిశీలించారు. చీడిగుమ్మల గ్రామంలో రైతుల కోసం ఏర్పాటు చేసిన కస్టం ఐరింగ్ సెంటర్‌లో రైతులకు మంజూరైన ట్రాక్టర్లను స్ప్రేయర్లను జడ్పిటిసి సుర్ల గిరిబాబుతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో జయరాం, మండల ప్రత్యేకాధికారి కూర్మినాయుడు, హౌసింగ్ డిఈ ఫణీంద్ర, పిఆర్ డిఈ ప్రసాదరావు, ఏడిఏ వి.మోహన్‌రావు, ఇన్‌చార్జ్ తహశీల్దార్ ఆనందరావు, ఎంపిడిఒ డేవిడ్‌రాజు, ఎంపిపి గజ్జలపు మణికుమారిలతో పాటు పలు శాఖల మండల స్థాయి అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

నాడు- నేడు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

మాట్లాడుతున్న కో-ఆర్డినేటర్

సంపూర్ణ సురక్ష కేంద్రం ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి - నర్సీపట్నం రూరల్:హెచ్.ఐ.వి, ఎయిడ్స్ రోగులకు అన్ని సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సంపూర్ణ సురక్ష కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర పెప్ ఫర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ రోగులకు అన్ని సేవలు ఒకే ఛానల్ ద్వారా వైద్యం అందించేందుకు, అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సంపూర్ణ సురక్ష క్లినిక్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్లినిక్ లో ముగ్గురు సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణధికారిని డాక్టర్ ఎం. నేలవేణి దేవి, సూపర్వైజర్ బద్రి పాల్గొన్నారు.

వాలంటీర్ ఉదారత

ప్రజాశక్తి - రావికమతం : విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న పెన్షన్ దారుడికి గ్రామ వాలంటీరు నూకినాయుడు పెన్షన్ అందజేశారు. మండలంలో మేడివాడ గ్రామానికి చెందిన బండారు సత్తిబాబు పెన్షన్న దారుడు ఇటీవల కాలంగా అనారోగ్యం తో కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు.

కెజిహెచ్‌లో పింఛను ఇస్తున్న వాలంటీర్